నమస్తే తెలంగాణ

నల్లగొండ

వాతావరణం
గరిష్ఠం 28.8°
కనిష్ఠం 15.2°

శనివారం 6, జనవరి 2018 | ntnews.com | ntnalgonda.com | పేజీలు : 16



మిర్యాలగూడ మండలం అవంతీపురం వద్ద మిషన్‌భగీరథ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్


వివరాలు 3లో...

'భగీరథ' పనుల్లో వేగం పెంచాలి

- ఫిబ్రవరి చివరి వరకు పూర్తి చేయాలి
- కలెక్టర్ గౌరవ్ ఉప్పల్
- అవంతీపురం ప్లాంటు పరిశీలన

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం వద్ద వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్.. మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి చివరినాటికి సిద్ధం చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని ఆదేశించారు.

– మిర్యాలగూడ రూరల్



గొర్రెల పెంపకందారులు మేపుడల కోసం మరబోట్లలో కృష్ణానదిని దాటుతున్న దృశ్యం.. (దళారులు సైతం ఇదే పద్ధతి అవలంబిస్తున్నారు)

గొర్రెల రవాణాపై నిఘా..

వివరాలు 3లో..

- సీరియస్‌గా తీసుకున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్
- సర్కిల్‌తండా వద్ద చెక్‌పోస్టు ఏర్పాటుకు ఆదేశం
- అధికారుల చర్యలతో దళారుల్లో దడ...

ప్రభుత్వం అందజేసిన సబ్సిడీ గొర్రెల రీసైక్లింగ్‌లో అక్రమార్కులు కొత్త పంథా అవలంబిస్తున్నారు. రోడ్డు మార్గాల్లో పటిష్ట నిఘా ఉండడంతో మరబోట్లలో కృష్ణా నది మీదుగా ఇతర రాష్ట్రాలకు గొర్రెలను తరలిస్తున్నారు. దీనిపై సీరియస్‌గా ఉన్న కలెక్టర్.. పటిష్ట నిఘా కోసం ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో నదీ మార్గాల్లో ఇప్పటికే జిల్లాలో పలు చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటుచేయగా.. తాజాగా నేరెడుగొమ్ము మండలంలోని సర్కిల్‌తండా వద్ద చెక్ పోస్టు ఏర్పాటుకు అధికారులు నిర్ణయించారు. మరో పక్క కేసులు, బైండోవర్లతో కఠిన చర్యలకు ఉపక్రమిస్తుండడం దళారుల గుండెల్లో దడ పుట్టిస్తోంది.

– దేవరకొండ, నమస్తేతెలంగాణ

బ్రహ్మోత్సవాలపై నజర్



గట్టుపై ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేసీ, ఆర్డీఓ

- ఈ నెల 22నుంచి చెర్వుగట్టు జాతర
- భక్తులకు ఇబ్బందులు కలిగించొద్దు
- ఏర్పాట్లపై జేసీ నారాయణరెడ్డి పరిశీలన
- నేడు అధికారులతో సమీక్ష



ప్రాణాలు పట్టాలపై...

2లో..

- ఆత్మహత్యలకు కేరాఫ్‌గా రైల్వేస్టేషన్లు
- ఏటా పదుల సంఖ్యలో బలవన్మరణాలు
- సూసైడ్ స్పాట్‌గా మారిన మిర్యాలగూడ స్టేషన్
- వారం వ్యవధిలో ముగ్గురు మృతి

రైళ్లు ప్రయాణించాల్సిన పట్టాలపై రక్తం ప్రవహిస్తోంది. ప్రయాణికులతో సందడిగా ఉండాల్సిన స్టేషన్లలో ఆర్తనాదాలు విన్పిస్తున్నాయి. అభద్రత, ఒత్తిడి, భయం, ఓటమి, అవమానం.. ఇలా ఎన్నో కారణాలతో క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయంతో ఏటా వందల మంది బలవన్మరణానికి పాల్పడుతున్నారు. విలువైన జీవితం అర్థాంతరంగా ముగిస్తూ తమపై ఆధారపడిన కుటుంబాలకు తల్లిదండ్రులకు తీరని వేదన మిగుల్చుతున్నారు. పట్టాలపై మాంసం ముద్దల్లా మారుతున్న దేహాలు చివరి చూపునకూ నోచనివ్వడం లేదు. ఆత్మహత్యకు పాల్పడుతున్న వారిలో అధికం పాతికేళ్ల లోపు వారే కాగా.. మిర్యాలగూడ రైల్వేస్టేషన్ పరిధిలో వారం రోజుల్లో ముగ్గురు యువకులు ఊపిరి తీసుకుని విషాదం మిగిల్చారు.

– నల్లగొండ క్రైం/మిర్యాలగూడ రూరల్

ఓ యువకుడు రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా కన్పించడంతో సర్ధిచెప్పి ఇంటికి పంపించాను. కానీ, మరోరోజు మళ్లీ పట్టాలపై ప్రత్యక్షమయ్యాడు.. దగ్గరికి వెళ్లేలోపే రైలు కిందపడి గిలగిలా కొట్టుకుంటూ క్షణాల్లో ప్రాణాలు విడిచాడు.. ఇలాంటి ఘోరాలు చూస్తూ పనిచేయడం చాలా బాధగా ఉంటుంది.

– ఓ రైల్వే ట్రాక్‌మెన్ ఆవేదన

సం..	మొత్తం	స్త్రీలు	పురుషులు
2016	85	7	78
2017	90	11	79

వృథాకానీయకు.. ఈ జీవితం..!

– మధ్యపేజీల్లో..

వ్యవసాయ బావిలో వృద్ధుడు మృతి


యల్లయ్య మృతదేహం

మోతె : ప్రమాదవశాత్తు వ్యవసాయబావిలో పడి వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధి లోని నామవరం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దైద యల్లయ్య(70) తన వ్యవసాయ బావి వద్దకు నీళ్లు తాగాడానికి వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి వ్యవసాయబావిలో పడ్డాడు. యల్లయ్య ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుటుపక్కల గాలించడం మొదలుపెట్టారు. వ్యవసాయబావి వద్దకు వెళ్లి చూడగా మృతిచెంది నీళ్లలో తేలుతూ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా దవాఖానకు తరలించారు. మృత్యుడికి భార్య, ముగ్గురు కుమారులు కలరు. మృతుడి కుమారుడు దైద వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

విద్యార్థి అదృశ్యం

- ప్రధానోపాధ్యాయుడు కొట్టడం వల్లనేనని తల్లిదండ్రుల ఆరోపణ


భరత్ (ఫైల్)

హాలియా, నమస్తే తెలంగాణ : విద్యార్థి అదృశ్యమైన సంఘటన అనుముల మండలంలోని చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం చోటు చేసుకోగా శుక్రవారం వెలుగులోకి వచ్చింది. విద్యార్థి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చింతగూడేనికి చెందిన పిల్లి వెంకటేశం, శంకరమ్మ కుమారుడు పిల్లి భరత్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో అల్లరి చేస్తున్నాడనే కారణంతో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమయ్య భరత్‌ను కొట్టాడు. దీంతో మనస్తాపానికి గురైన విద్యార్థి పాఠశాల నుంచి వెళ్లి ఇంటికి రాలేదు. దీంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురై శుక్రవారం బందువులతో కలిసి పాఠశాల వద్దకు చేరుకుని ప్రధానోపాధ్యాయుడు సోమయ్యను నిలదీశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొట్టడంతో తన కొడుకు భరత్ ఇంటికి రాకుండా కనిపించకుండాపోయాడని ఆరోపించారు. ఈ విషయమై విద్యార్థి తండ్రి వెంకటేశ్వర్లు హాలియా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనపై అనుముల ఎంఈఓ తరి రాము చింతగూడెం పాఠశాలలో విచారించారు. ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో జరిగిన ఘటనపై జిల్లా విద్యాశాఖాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమయ్యను వివరణ కోరగా తాను విద్యార్థి భరత్‌ను కొట్టలేదని, అల్లరి చేస్తున్నాడని తోటి విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందలించానని తెలిపాడు.

ప్రాణాలు పట్టాలపై....

- ఆత్మహత్యలకు కేరాఫ్‌గా రైల్వేస్టేషన్లు
- ఏటా పదుల సంఖ్యలో బలవన్మరణాలు
- సూసైడ్ స్పాట్‌గా మారిన 'మిర్యాలగూడ' స్టేషన్
- వారం వ్యవధిలో ముగ్గురు మృతి

(నల్లగొండక్రైం)

రైలు పట్టాలపై జరుగుతున్న ఆత్మహత్యలు కుటుండాల్లో తీరని శోకాన్ని మిగుల్చుతున్నాయి. ప్రతి ఏటా రైలు పట్టాలపై వందల మంది ఆత్మహత్యలకు, ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నారు. 2017లోనే జిల్లాలో 90 మంది రైలు ప్రమాదంలో మృతి చెందారు. క్షణికావేశంతో తీసుకునే నిర్ణయం నూరేళ్ల జీవితాన్ని నాశనం చేస్తుంది. ప్రేమ విఫలమైందని కొందరు.. భార్యభర్తల మధ్య తగాదాలతో మరికొందరు.. మానసిక వేదనతో కొందరు.. ఇలా ఎంతో మంది జిల్లాలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2016లో జిల్లాలో రైలు కింద పడి 85మంది మృతి చెందగా, అందులో ఏడుగురు మహిళలు, 78మంది పురుషులు ఉన్నారు. 2017మంది 90మంది మృతి చెందగా, వారిలో 11మంది మహిళలు, 79మంది పురుషులు ఉన్నారు. ఈ ప్రమాదాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న రైల్ పట్టాల వెంట కంచెను ఏర్పాటు చేయకోవడం వల్లే ఈ ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని రైల్వే పోలీసులు తెలుపుతున్నారు. నల్లగొండ ప్రాంతంలోని హనుమాన్ నగర్, శ్రీనగర్ ప్రాంతాల్లో రైలు పట్టాల వెంట ఎలాంటి కంచ ఏర్పాటు చేయకపోవడంతో ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా రైలు కింద పడి మృతి చెందుతున్నారు.మిర్యాలగూడ ప్రాంతాల్లో కూడా పట్టణ సరిహద్దులో ఉన్న కంచెను ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని రైల్వే పోలీసులు తెలిపారు.

ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరం

యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలే తప్ప ఆత్మహత్యలు చేసుకోవద్దు. ఉద్యోగం, ఇతర కారణాలతో ప్రాణాలు తీసుకోవడం సరైన చర్య కాదు. వారం రోజుల వ్యవధిలోనే ముగ్గురు రైళ్ల కిందపడి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. వారికి శోకసంద్రంలో ఉంచొద్దు.

– తూడి అచ్చుతం, రైల్వే ఎస్ఐ

సూసైడ్ స్పాట్‌గా మిర్యాలగూడ రైల్వేస్టేషన్



మిర్యాలగూడ రైల్వే స్టేషన్

(మిర్యాలగూడ రూరల్)

మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ డెడ్ స్పాట్‌గా మారుతోంది. ఇటీవల రైవ్లే పట్టాలపై జరిగిన ఆత్మహత్యలలో 25 నుంచి 30 ఏళ్ల వయస్సు ఉన్న యువకులు ఉన్నారు.

5 నెలల వ్యవధిలో 8 మంది ఆత్మహత్య...

ఇక్కడి రైల్వే స్టేషన్ పరిధిలో గడిచిన 5 నెలల కాలంలో మొత్తం 8 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలుపుతున్నారు. 115 కిలోమీటర్ టీక్యాతండా నుంచి 112 కిలోమీటర్ వాటర్ ట్యాంక్ తండా సమీప ప్రాంతాల్లోనే ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా తెలుస్తోంది.

- 2017 ఆగస్టు 27న త్రిపురారం మండలం బాబుసాయిపేటకు చెందిన బైక్ మెకానిక్ చరణ్, మొబైల్ షాపు నిర్వాహకుడు నాగరాజు స్నేహితులు టీక్యాతండా సమీపంలో ఆత్మహత్య చేసుకున్నారు.
- 2017 అక్టోబర్ 21 ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలికి చెందిన గంజి మల్లికార్జునరావు కుమారుడు సురేంద్రబాబు 115 కిలోమీటర్ వద్ద..
- 2017 నవంబర్ 8న నందిపహాడ్‌కు చెందిన దాసరి లక్ష్మమ్మ రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకుంది.
- 2017 డిసెంబర్ 29న మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకు చెందిన గిన్నెరెడ్డి ప్రమీళ ఆత్మహత్య పాల్పడిన సంగతి తెలిసిందే. ఇదే నెల 31న గ్రూప్–2 సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న మోడెం శ్రీనివాసరెడ్డి పెద్ద పేగు వ్యాధితో ఆత్మహత్య చేసుకున్నాడు. తాజాగా బుధవారం మిర్యాలగూడ పట్టణం గణేష్‌నగర్ వాసి బీటెక్ విద్యార్థి ఎలిజర్ల సురేష్ బలవన్మరణం చెందడం తెలిసిందే.

పీడీఎస్ బియ్యం దందా ముఠా అరెస్టు


నిందితులను చూపుతున్న పోలీసులు

దామరచర్ల : తెలంగాణ నుంచి ఆంధ్రాకు అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తూ దందా నిర్వహిస్తున్న ముఠాను వాడపల్లి పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వాడపల్లి ఎస్ఐ రామన్‌గౌడ్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రాలోని దాచేపల్లి మండలకేంద్రానికి చెందిన మందపాటి నర్సింహారావు, బొమ్మిరెడ్డి పవర్‌కుమార్, కొమ్ము శివకుమార్ గత కొంతకాలంగా తెలంగాణ నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి రాత్రి వేళల్లో ఆంధ్రాకు తరలిస్తున్నారు. పలుమార్లు వాహనాలు దొరికనప్పటికీ వీరు మాత్రం పరారీలో ఉంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం దాచేపల్లి పోలీసుల సమాచారంతో వాడపల్లి పోలీసులు నిందిదులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో నర్సింహారావుపై తెలంగాణాలోని వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో మూడు, మఠంపల్లి, హుజూర్‌నగర్, మాడ్డులపల్లి పోలీస్‌స్టేషన్లలో ఒక్కొక్క కేసు నమోదయింది. వీరు తెలంగాణ నుండి బియ్యాన్ని ఆంద్రాకు తరలించి చిలకలూరిపేటలో డంప్ చేసి అక్కడ నుండి కాకినాడ రేవు పోర్టుద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందుతులను మిర్యాలగూడ కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. వీరితో పాటుగా రేషన్ బియ్యం తరలింపు కేసులో గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామానికి చెందిన డీలర్ అరిబండి కిరణ్‌కుమార్‌ను కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో పోలీసు సిబ్బంది సంతోష్‌రెడ్డి, కాశయ్య, నాగార్జున, గోపి, అజీం, జోజీ తదితరులు పాల్గొన్నారు.

10క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

మేళ్లచెర్వు : మండల పరిధిలోని యతిరాజపురంతండాలో 10క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భూక్యా సైదా ఇంట్లో నిల్వ చేసిన 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నారు. బియ్యాన్ని స్టేషన్‌కు తరలించామని, నిందితులు పారిపోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

అక్రమ రవాణాపై నిఘా..

- మరబోట్లలో సబ్సిడీ గొర్రెల తరలింపు..
- సీరియస్‌గా తీసుకున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్
- సర్కిల్‌తండా వద్ద చెక్‌పోస్టు ఏర్పాటుకు ఆదేశం
- విక్రయదారుల్లో దడ పుట్టిస్తున్న ప్రభుత్వ చర్యలు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : యాదవ, కురుమ సామాజిక వర్గాల ఆర్థికస్థితిగతులను పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న 'ప్రత్యేక గొర్రెల పంపిణీ పథకం' పక్కదారి పడుతున్నది. కొందరు లబ్ధిదారులు సబ్సిడీ గొర్రెలను విక్రయించేందుకు సిద్ధపడుతుండగా దళారులు దందాను మరింత ప్రోత్సహిస్తున్నారు. కేసులు, బైండోవర్లతో కఠిన చర్యలకు అధికార యంత్రాంగం ఉపక్రమిస్తున్నా సబ్సిడీ గొర్రెలు పట్టుబడుతున్న ఉదంతాలు ఇప్పటికీ అక్కడక్కడా వెలుగుచూస్తూనే ఉన్నాయి. రోడ్డు మార్గంలో నిఘా ఎక్కువగా ఉండడంతో అక్రమార్కులు గొర్రెల తరలింపునకు కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. కృష్ణా నది మీదుగా మరబోట్లలో గొర్రెలను ఆంధ్రాకు తరలించి అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం చిట్యాల ప్రాంతానికి చెందిన 170గొర్రెలను ఆంధ్రాకు మరబోట్లలో తరలించేందుకు దళారులు యత్నిస్తుండగా చందంపేట మండలంలోని సర్కిల్‌తండా వద్ద పోలీసులు పట్టుకున్నారు. విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయి నిఘాకు చర్యలు చేపట్టారు.

సర్కిల్‌తండా వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు..

పొగిళ్ల వద్ద ఉన్న రేవు నుంచి గొర్రెలను మరబోట్లలో తరలిస్తుండడంతో ప్రధాన మార్గమైన సర్కిల్ తండా వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేయాలని తాజాగా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. పోలీస్ శాఖ, అటవీశాఖ, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో చెక్‌పోస్టుపై పక్కా నిఘా ఉంచనున్నారు. ఇప్పటికే జిల్లాలోని వాడపల్లి, అడవిదేవులపల్లి ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. అయితే జిల్లా నలుమూలల నుంచి గొర్రెలను కంబాలపల్లి, పొగిళ్లల మీదుగా మరబోట్లలో తరలిస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన రహదారులపై సైతం దృష్టి పెట్టారు. మార్కెటింగ్ శాఖ అధికారులనూ ఇందులో భాగస్వామ్యం చేశారు. గుండ్రాంపల్లి, కేతేపల్లి, వలిగొండ, మిర్యాలగూడ తదితర మార్గాల్లోనూ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన చెక్ పాయింట్ల వద్ద ఆయా శాఖల అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు.

క్రయ, విక్రయదారుల్లో వణుకు..

జిల్లాలో 32వేల యూనిట్ల లక్ష్యానికిగాను ఇప్పటివరకు 12,250 యూనిట్లను(2.50లక్షల గొర్రెలు) పంపిణీ చేశారు. ఇంకా 4.20లక్షల గొర్రెలను పంపిణీ చేయాల్సి ఉంది. పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెలు చాలా వరకు పక్కదారి పట్టడంతో అధికారులు చేపడుతున్న కఠిన చర్యలు క్రయ, విక్రయదారుల్లో దడ పుట్టిస్తున్నది. గొర్రెలు పట్టుబడ్డ సందర్భాల్లో నేటికీ 40 కేసులను నమోదు చేశామని సంబంధిత అధికారులు చెబుతున్నారు. 60 మంది కటకటాల పాలుకాగా 40 మందిని బైండోవర్ చేశారు. పశువుల సంతలు సైతం అక్రమాలకు కేంద్రాలుగా మారుతుండడంతో అధికార యంత్రాంగం వీటిపైనా ప్రత్యేక దృష్టిపెట్టింది. జిల్లాలో అతిపెద్ద సంతలైన నార్కట్‌పల్లి, కొండమల్లేపల్లి సంతలపైనా అధికారులు దృష్టి సారించారు. ట్యాగింగ్ చేసిన గొర్రెల కొనుగోళ్లు జరగకుండా చూడాలని, వాటికి రహదారి చిట్టీలను సైతం ఇవ్వవద్దంటూ సంబంధీకులకు నిర్ధిష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

సబ్సిడీ గొర్రెలను అమ్మినా, కొనుగోలు చేసినా కేసులు నమోదు చేస్తాం. జిల్లాలో ఇప్పటికే పోలీసు కేసులు, బైండోవర్లతో దందాపై కఠిన చర్యలకు ఉపక్రమించాం. లబ్ధిదారులు ఎట్టిపరిస్థితిలోనూ గొర్రెలను విక్రయించడానికి వీల్లేదు. విక్రయించినట్లు తేలితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. కృష్ణా నదిపై మరబోట్ల ద్వారా గొర్రెలను తరలిస్తుండడంతో చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తున్నాం.

- సీహెచ్ రమేష్, పశుసంవర్ధకశాఖ జేడీ



అధికారులతో మాట్లాడుతున్న జేసీ నారాయణరెడ్డి

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి : జేసీ

- అధికారులతో నేడు కలెక్టర్, ఎమ్మెల్యే సమీక్ష

నార్కట్‌పల్లి : ఈ నెల 22నుంచి 29వరకు నిర్వహించనున్న చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాటు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చెరువుగట్టు ఆలయాన్ని ఆయన సందర్శించి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం మాట్లాడుతూ గతేడాది బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టిన చర్యలు బాగున్నాయని అన్నారు. ఈ ఏడాది ఉత్సవాలకు రెట్టింపు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. ఆలయ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులున్నా శనివారం కలెక్టర్, ఎమ్మెల్యే వీరేశం అధికారులతో నిర్వహించనున్న సమీక్ష సమావేశంలో వారి దృష్టికి తేవాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీఓ వెంకటాచారి, తహసీల్దార్ పోల విజయలక్ష్మి, ఇన్‌చార్జి ఈఓ సైకం అంజనారెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ తిరుపతిరెడ్డి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

'మిషన్ భగీరథ' పనుల్లో వేగం పెంచాలి

- సమీక్ష సమావేశంలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్
- అవంతీపురంలో పనుల నిర్వహణ తీరు పరిశీలన



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

మిర్యాలగూడ రూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ సూచించారు. శుక్రవారం మండలంలోని అవంతీపురం ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం అవంతీపురంలో చేపడుతున్న మిషన్ భగీరథ హెడ్‌వర్క్స్ పనులను పరిశీలించి మాట్లాడారు. అక్కంపల్లి, ఉదయం సముద్రం పనులు వేగంగా సాగుతున్నాయని, ఇక్కడ పను లు ఆలస్యంగా జరుగుతున్నట్లు గుర్తించామని చెప్పారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా చేపట్టిన ఇంట్రా విలేజ్, ఓవర్ హెడ్‌ట్యాంకులు, ఫిల్టర్‌బెడ్, సంపుల నిర్మాణం, ఇతర పనులు ఏ మేర పూర్తయ్యాయి... పను ల్లో ఆలస్యానికిగల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరి చివరి నాటికి పనులు పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులు, వర్క్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి ఇంటింటికీ తాగునీరు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. అదే విధం గా మండలంలోని కిష్టాపురంలో మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్, కొత్తూరులో ఇంట్రావిలేజ్ పనులతోపాటు లావూడి తండాలో డబుల్‌బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులు, గుమస్తాల కా లనీలో నిర్మించనున్న డబుల్ బెడ్రూం ఇండ్ల స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట మిర్యాలగూడ ఇన్‌చార్జి ఆర్డీఓ గోపాల్‌రావు, మిషన్‌భగీరథ ఎస్‌ఈ మధుబాబు, ఇంట్రావిలేజ్ ఈఈ పాపారావు, డీఈలు అన్వ ర్, బ్రహ్మంబాబు, తహసీల్దార్లు కృష్ణారెడ్డి, గణేష్‌లున్నారు.

భూ నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటాం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్
- చింతపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం చెక్కుల పంపిణీ



రైతుకు పరిహారం చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, నమస్తేతెలంగాణ : భూ నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో చింతపల్లి, మల్లారెడ్డిపల్లి, నర్సల్లపల్లి గ్రామాల పరిధిలో భూములు కోల్పోయిన 74మంది రైతులకు పరిహారం చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతపల్లి ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురవుతున్న 80ఎకరాలకు చెందిన రైతులకు రూ.4.24కోట్లు పరిహారం చెక్కులను అందజేశామని, మరో 320ఎకరాలకుగాను రైతులకు త్వరలో పరిహారాన్ని అందించనున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఎకరానికి రూ.5.15 లక్షలు పరిహారం అందజేస్తున్నదని తెలిపారు. నియోజకవర్గంలో రైతులకు సాగు, తాగునీటిని అందించేందుకు యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ వెంకటేశం, ఎస్‌డీసీ జగన్నాథరావు, ఆర్డీఓ లింగ్యానాయక్, డిప్యూటీ ఇంజినీర్ రమేష్, తహసీల్దార్ దేవదాసు తదితరులున్నారు.

జైలు ఉత్పత్తుల విక్రయకేంద్రం ప్రారంభం



హాలియాలో విక్రయకేంద్రాన్ని ప్రారంభిస్తున్న జైలు సూపరింటెండెంట్ శ్రీనివాస్

హాలియా, నమస్తే తెలంగాణ : పట్టణంలో జైలు ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని జిల్లా సబ్ జైలు సూపరింటెండెంట్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంచల్ గూడ, చర్లపల్లి, వరంగల్ కేంద్ర కారాగారాలతో పాటు 7 జిల్లా జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు తయారు చేసిన వస్తువులను విక్రయ కేంద్రాల ద్వారా అమ్మకాలు చేపడుతునట్లు తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ జైలర్ బి.నాగరాజు, సిబ్బంది రాము, బాస్కర్, హాలియా ఎస్ఐ బుడిగె సతీష్‌కుమార్, పారా లీగల్ అడ్వైజర్ నజీర్‌పాష, నరేష్, మిరియం ఆదినారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : మండల కేంద్రంలో జైలు ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా సబ్ జైలు అధికారి , జైళ్ల డీఎస్పీ డి.శ్రీనివాస్ ప్రారంభించారు. 7 జిల్లా జైళ్లలో శిక్ష ఖైదీలు తయారు చేసిన గృహావసరాల వస్తువులు, దుస్తులు, సబ్బులు, నోట్ పుస్తకాలు అవుట్‌లెట్లలో అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో అవుట్‌లెట్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. బహిరంగ మార్కెట్ కంటే చౌకధరలకు వస్తువులు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో నిడమనూరు ఎస్ఐ భీమనమోని యాదయ్య, మిర్యాలగూడ డిప్యూటీ జైలర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


జిల్లా సబ్ జైలు అధికారి శ్రీనివాస్‌కు మొక్కను బహుకరిస్తున్న నిడమనూరు ఎస్ఐ యాదయ్య

సంక్షిప్తంగా...

కేజీబీవీ ఉపాధ్యాయులకు సన్మానం

హాలియా, నమస్తే తెలంగాణ : సావిత్రీబాయి పూలే 187వ జయంతి సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం హాలియాలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో అనుముల ఎంపీడీఓ అవిరెండ్ల జానయ్య, సంఘం జిల్లా కోశాధికారి పెరుమాళ్ల వెంకటేశం, జిల్లాకార్యవర్గ సభ్యురాలు ఆర్.రమాదేవి, మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్దెల ప్రసాద్, రమావత్ ప్రశాంత్‌కుమార్, డి.వెంకన్న, కె.మధుసూదన్, కె.నాగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన పాస్టర్లు

హాలియా, నమస్తే తెలంగాణ : సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ప్రత్యేక ప్రార్ధనకు హాలియా నుంచి పాస్టర్లు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో డేవిడ్‌రాజు, ఎన్.ఎలిషారావు, జాన్ మార్క్, కె.చందునాయక్, కె.సామేలు, ప్రభాకర్, కె.డేవిడ్‌రాజు ఉన్నారు.

తిరుమలగిరి (సాగర్) : మండలం నుంచి తరలివెళ్లిన వారిలో పాస్టర్ ఫెలోషిప్ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోర్ర అశోక్‌నాయక్, డేవిడ్‌రాజ్, ఏలీషారావు, జాన్‌మార్క్, చందునాయక్, పామేల్, ప్రభాకర్, మోతీలాల్, శ్రీనునాయక్ తదితరులున్నారు.


పూసల కులస్తులను ఆదుకోవాలి : శ్రీనివాస్

హాలియా, నమస్తే తెలంగాణ : పూసల కులస్తులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హాలియాలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పూసల కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. డబుల్‌బెడ్రూం పథకాన్ని వర్తింపజేయాలని, బీసీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలను బ్యాంక్‌లకు సంబంధం లేకుండా నేరుగా ఒక్కో కుటుంబానికి రూ.5లక్షలు మంజూరుచేయాలని కోరారు. మండల గౌరవ అధ్యక్షుడు పొదిల కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పసుపులేటి అంజిబాబు, జిల్లా కార్యదర్శి పొదిల సైదులు, మండలాధ్యక్షుడు పొదిల రాము, శేఖర్, పి.గోవింద్, ఆంజనేయులు, నర్సింహ, కోటేశ్వర్‌రావు, రామయ్య, రామ్మూర్తి, శ్రీను, పొదిలి శ్రీను, సైదులు, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, సైదులు, రమణయ్య, రమణ, యశోద, నాగమణి తదితరులు పాల్గొన్నారు.


మానసిక వికలాంగుడి పట్ల ఔదార్యం


మానసిక వికలాంగుడితో తుమ్మడం గ్రామస్తులు

నిడమనూరు : ఆయనో మానసిక వికలాంగుడు.. ఊరూ పేరూ తెలియదు.. గడ్డాలు.. మీసాలు పెంచుకుని దొరికింది తిని రోడ్డు పక్కనే కునుకుతీస్తాడు.. ముకుందాపురంలో గత కొన్నేళ్లుగా దర్శనమిస్తున్న మానసిక వికలాంగుడి దుస్థితి ఇది.. తుమ్మడం గ్రామస్తులు కొప్పోజు సైదాచారి, ఆవుల కోటేష్, గార్లపాటి శ్రీను ఈ విషయంపై చలించిపోయారు. వెంటనే మానసిక వికలాంగుడికి క్షవరం చేయించడమే గాక శుభ్రంగా స్నానం చేయించి కొత్త దుస్తులు అందజేశారు. అతడికి కావలసిన ఆహారం అందించి ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా కొప్పోజు సైదాచారి మాట్లాడుతూ మానసిక వికలాంగుడికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.


మానసిక వికలాంగుడు

బైకును ఢీకొన్న లారీ.. ఒకరికి తీవ్రగాయాలు


లారీ టైర్ కింద ఇరుకున్న బైకు, ఇన్‌సెట్లో గాయపడిన బాషా

నాగార్జునసాగర్ : బైకును లారీ ఢీకొట్టడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన నాగార్జునసాగర్‌లోని పైలాన్‌కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలంలోని నిమ్మనాయక్‌తండాకు చెందిన రమావత్ బాషా తన భార్యతో బైకుపై మాచర్ల నుంచి తండాకు వస్తున్నాడు. పైలాన్‌కాలనీ కొత్త బ్రిడ్జి ములమలుపు వద్దకు రాగానే మహారాష్ట్ర నుంచి మర్కాపురం వెళ్తున్న లారీ బైకును ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బాషా కాలుకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని స్థానిక కమలానెహ్రూ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సోమ్లనాయక్ తెలిపారు.

కారు బోల్తా.. నలుగురికి గాయాలు

హాలియా, నమస్తే తెలంగాణ : వేగంగా వస్తున్న కారు అదుపుతప్పి బోల్తాపడడంతో నలుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన పెద్దవూర మండలంలోని సంగారం స్టేజి సమీపంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదారాబాద్ నుంచి నాగార్జునసాగర్ వైపు వస్తున్న కారు సంగారం స్టేజి సమీపంలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో కారు రోడు వెంట ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో విరిగిపడింది. ఆ సమయంలో కారులో నలుగురు ప్రయాణిస్తున్నప్పటికీ స్వల్పగాయాలతో బయటపడ్డారు. స్థానికులు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక దవాఖానకు తరలించారు.


బోల్తా పడిన కారు

గాలికుంటువ్యాధి నివారణ టీకాలతో పశువులకు మేలు

• మండల పశువైద్యాధికారి శశికళ

త్రిపురారం : పశువులకు ముందస్తుగా గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయించడం వల్ల మేలు జరుగుతుందని మండల పశువైద్యాధికారి శశికళ అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం, ఘంటారావుక్యాంపు, గొల్లగూడెం గ్రామాల్లో శుక్రవారం 760 పశువులకు ఉచితంగా గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు ముందస్తుగా టీకాలు వేయించడం వల్ల వ్యాధి సోకదన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నజీరుద్దీన్, శ్రీనివాస్, మట్టయ్య, కృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటమ్మ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంజుల

ఆడపిల్లలపై వివక్ష తగదు

• ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల

గుర్రంపోడు : ఆడపిల్లలపై వివక్ష తగదని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. శుక్రవారం మండలంలోని కాల్వపల్లిలో 'మన ఇంటి లక్ష్మి'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల చదువు, వివాహానికి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మారం గోపాల్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నేడు 'మన ఇంటి లక్ష్మి'పై అవగాహన సదస్సు

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్‌లోని హిల్‌కాలనీలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఉదయం 10గంటలకు 'మన ఇంటి లక్ష్మి'పై అవగాహన సదుస్సు నిర్వహిసున్నట్లు సీడీపీఓ గంధం పద్మావతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల్యవివాహలపై, అక్రమశిశు విక్రయాలు, బాలలహక్కులపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

ఏఎమ్మార్పీ ద్వారా చెరువులు నింపాలి

• టీఆర్ఎస్ మండల కార్యదర్శి చెన్నారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న చెన్నారెడ్డి

గుర్రంపోడు : ఏఎమ్మార్పీ డిస్ట్రిబ్యుటరీ కాల్వల ద్వారా చెరువులను నింపాలని టీఆర్ఎస్ మండల కార్యదర్శి గజ్జెల చెన్నారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అదేశాలు వచ్చినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో చెరువులను నింపడం లేదన్నారు. ఇప్పటి వరకు డిస్ట్రిబ్యూటరీ 17, 19, 20 కాల్వల ద్వారా చాంమ్లేడు, చేపూరు, తేరాటిగూడెం, మొసంగి చెరువులు నింపకపోవడంతో అయకట్టు కింద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి చెరువులను నింపాలని కోరారు. కార్యక్రమం ఎంపీటీసీ ఆడెపు వెంకటయ్య, నాయకులు గోలి వెంకటేశ్వర్లు, బడుగుల శ్రీనివాస్, ఒంటెద్దు పురుషోత్తంరెడ్డి, వాసు సత్యం పాల్గొన్నారు.

విద్యార్థులు మూఢనమ్మకాలను వదిలేయాలి

• ఎస్ఐ క్రాంతికుమార్

గుర్రంపోడు : విద్యార్థులు మూఢనమ్మకాలను వదిలేయాలని ఎస్ఐ క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా, ఆదర్శ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఎస్ఐ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై ఆవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలను నమ్మకుండా పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున చదువుపై దృష్టి సారించాలన్నారు. అనంతరం మూఢనమ్మకాలపై నిర్వహించిన ప్రదర్శన పలువురి అకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యామురాళ్లు అపర్ణ, పుష్పలత, ఎస్ఎస్ఎఫ్ నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాల్వల పునరుద్ధరణతో గ్రామాలకు నీరు

• ఎమ్మెల్యే రవీంద్రకుమార్


చందంపేట : గుంటుపల్లి వద్ద కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్


డిండి : కల్యాణ లక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట : కాల్వల పునరుద్ధరణకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, అందులో భాగంగానే కాల్వలను పరిశీలించడం జరిగిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని చందంపేట, గుంటిపల్లి, ముడుదండ్ల గ్రామాలకు వెళ్లే కాల్వలను ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నక్కలగండి ప్రాజెక్టు పనులకు పరిశీలనకు వచ్చిన భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించారని అన్నారు. సీఎం కేసీఆర్ రైతులను రాజుగా చేసేందుకు నిత్యం ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తున్నారన్నారు. డిండి రిజర్వాయర్ నుంచి చందంపేట, నేరెడుగొమ్ము మండల పరిధిలోని ముడుదండ్ల, చందంపేట, గన్నెర్లపల్లి, పోలేపల్లి, చెంచు కాలనీ, గాగిళ్లాపురంతో పాటు నేరెడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం, చెంచు కాలనీ, పలుగు తండాలకు కాల్వల ద్వారా నీటిని అందిస్తే ఆయా గ్రామాలకు చెందిన చెరువులకు నీటిని నింపేందుకు ఉపయోగపడుతుందన్నారు. దీంతో ఆయా గ్రామాలకు తాగు, తాగు నీరందించవచ్చన్నారు. గత 30 ఏళ్ల నుంచి పడావుగా ఉన్న కాల్వలను సుమారు 21 కి.మీల మేరకు మరమ్మతులు చేసి నీటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆయన వెంట ఇరిగేషన్ శాఖ అధికారులు సీఈ సునీల్ కుమార్, ఎస్ఈ హమీద్ ఖాన్, ఈఈ భద్రు నాయక్, డీఈ రూప్ల నాయక్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రమావత్ లాలునాయక్, పీఏసీఎస్ చైర్మన్ కొండల్‌రెడ్డి, మల్లారెడ్డి, అనంతగిరి, మున్నయ్య యాదవ్, బొడ్డుపల్లి కృష్ణ, వీరారెడ్డి, జనార్దన్‌రావు, బాలు నాయక్, బొమ్ము వెంకటయ్యఉన్నారు.

ఆడబిడ్డలను భారంగా భావించొద్దు

డిండి : ఆడపిల్ల పుడితే భారంగా భావించవద్దు వారిని గౌరవంగా చూడాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 34మంది లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు తమ ఆడబిడ్డల వివాహం భారం కాకూడదనే వారిని ఆదుకునేందుకు సీఎంకేసీఆర్ దేశంలోని ఏరాష్ట్రంలో లేని విధంగా కల్యాణలక్ష్మి, శాదీముబాకర్ పథకాలన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరకారినాగమ్మ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సీనియర్‌అసిస్టెంట్ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు అలివేలు, భారతమ్మ, మంజుల, లక్ష్మమ్మ, ఎల్లమ్మ, రామస్వామి, జనార్దన్‌రావు, నాయకులు రామ్‌కిరణ్, పొనగంటి కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, యాదగిరిరావు, నాగార్జున్‌రెడ్డి, గుర్రం రాములు, లక్ష్మారెడ్డి, దామోదర్‌రావు, రవీందర్‌రావు, ఎస్.కృష్ణారెడ్డి, వెంకటయ్య, గడ్డమీదిసాయి, చంద్రారెడ్డి, సత్తిరెడ్డి, వెంకటయ్య, శ్రీను, విష్ణు, అంతిరెడ్డి, ఎం.రాములు, లింగమయ్య, బద్య, సైదులు, రాము, బి.తిర్పతయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య

టీఆర్‌ఎస్‌తోనే మండలాభివృద్ధి : సర్వయ్య

చందంపేట : టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మండలం సమగ్రాభివృద్ధి జరుగుతుందని మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిజాం నవాబ్ కాలం నాటి కాల్వలు మరమ్మతులకు నోచుకుంటున్నాయంటే తెలంగాణ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. నక్కలగండి పరిశీలనకు వచ్చిన మంత్రులు హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి, నాయిని నర్సింహారెడ్డిల దృష్టికి ఈ ప్రాంత ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కమార్ మంత్రుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించారన్నారు. నిధులు సైతం త్వరలోనే మంజూరు కానున్నాయని, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ చొరవతో చందంపేట, నేరెడుగొమ్ము మండలాల్లో సాగు,తాగునీటికి ఇబ్బందులు తొలగిపోనున్నాయన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి, మున్నయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, బోడయ్య, బొజ్జయ్య, జంగయ్య, యాదయ్య, అనంతగిరి, పరమేష్ యాదవ్, వెంకటయ్య, విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 27 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను తహసీల్దార్ ఏఆర్‌నాగరాజు శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి చెక్కులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో పద్మ, నాయకులు మేడారం నారాయణ, పేర్ల రామయ్య పాల్గొన్నారు.

కొమ్మెపల్లిలో గ్రీన్ డే

దేవరకొండ, నమస్తేతెలంగాణ: దేవరకొండ మండలం కొమ్మెపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గ్రీన్ డేను నిర్వహించారు. హెచ్ఎం పొట్ట ముత్యాలు పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని మొక్కలకు విద్యార్థులు నీళ్ళుపోసి హరితహారం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.సుధాకర్, విద్యావలంటీర్లు అంకూరి వనజ, సాయి ఆనంద్, అఖిల పాల్గొన్నారు.

ప్రజలు అభివృద్ధికి ఓటువేస్తారు : స్రవంతి


మాట్లాడుతున్న పాల్వాయి స్రవంతి

డిండి : ప్రజలు అభివృద్ధిని కొరుకుంటున్నారని, అభివృద్ధిని చూసి ఓటు వేస్తారని ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నీటి పారుదల శాఖ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి దేవరకొండకు అధిక నిధులు వెచ్చించి అభివృద్ధి చేశారని, ఆయన రూ.10లక్షల కంట్రిబ్యూషన్‌తో గతేడాది డిండి మండలంలో రూ.50లక్షల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో రఘువీర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న 207 మంది విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం నేత్ర పరీక్షలు నిర్వహించారు. స్థానిక వైద్యులు సత్యనారాయణ కంటి అద్దాలను ఉచితంగా అందజేస్తానన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సముద్రాల జగతయ్య, శిఖిలంబట్ల బాలరాజు, జిల్లా చైర్మన్ గాజుల రాజేష్, సభ్యులు ఓంకారం, ప్రిన్సిపాల్ అనితారెడ్డి, ఉపాధ్యాయులు వసంత, పద్మ, సంధ్యారాణి, రాజ్యలక్ష్మి, నవనీత, సుజాత, రమాదేవి, కవిత, సరస్వతి, ఆప్తాలమిస్ట్ వెంకటరత్నం, హరి, రవి, బెస్సీ, ధనలక్ష్మి, శేలేష్ ఉన్నారు.

మరుగుదొడ్డి నిర్మించుకోవాలి : ఎంపీడీఓ


పీఏపల్లి : మాట్లాడుతున్న ఎంపీడీఓ పూలమ్మ

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని ప్రతి ఇంటిలో ప్రజలు మరుగుదొడ్డి నిర్మించుకుని బహిరంగమలమూత్ర విసర్జనలేని మండలంగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ పూలమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని అంగడిపేట గ్రామపంచాయతీలో స్వచ్ఛ భారత్-స్వచ్ఛమిషన్‌లో భాగంగా గ్రామస్తులకు మరుగుదొడ్డి నిర్మాణంపై అవగాహన కల్పించారు. అనంతరం అంగడిపేట తండాలో పలు నివాసాల్లో మరుగుదొడ్డి పనులను ప్రారంభించి వాటి పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సరస్వతి పాండునాయక్, పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రవి పాల్గొన్నారు.

మరుగుదొడ్లు లేకపోతే విద్యుత్ కట్

మాల్ : గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే వారికి ఇంటికి విద్యుత్ కనెక్షన్ తొలగించక బడుతుందని ఎంపీడీఓ రామావత్ మమతాబాయి అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని వీకే మల్లేపల్లిలో ఇంటింటి సర్వే నిర్వహించి మరుగు దొడ్లు లేని వారి ఇంటికి విద్యుత్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారిస్తే సహించబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం విజయలక్ష్మి, ఏపీఓ వెంకన్న ఉన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ సామ్యానాయక్

నేరెడుగొమ్ము (చందంపేట) : మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థులకు శుక్రవారం ఎంఈఓ సామ్యానాయక్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను తీర్చే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పరశురాములు, ఎంపీటీసీ గిరి, పాపానాయక్, గడ్డం వెంకటయ్య, ప్రధానోపాధ్యాయురాలు మల్లేశ్వర్‌నాయక్, ఎస్ఓ లక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆర్టీసీ డిపో ఎదుట నిరసన

దేవరకొండ, నమస్తేతెలంగాణ: రాజ్యసభలో ప్రవేశపెడుతున్న రోడ్ సేఫ్టీ బిల్లును నిరసిస్తూ శుక్రవారం స్థానిక డిపో ఎదురుగా టీఎంయూ ఆధ్వర్యంలో కార్మికులు మధ్యాహ్న భోజన విరామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు కరీముల్లా, ఎంజే ఖాన్, రాఘువేందర్, బద్రయ్య, రాజేందర్, దీపాలాల్, పున్న శ్రీనివాస్, మిజావుద్దీన్‌లు పాల్గొన్నారు.

పాఠశాల సమావేశం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మహిత స్వచ్ఛంద సంస్థ, దేవరకొండ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్లు హరిలాల్, శంకర్, హెచ్ఎం చీన్యానాయక్, విద్యాకమిటీ చైర్మన్ రజితావెంకన్న, ధనమ్మ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడి మృతి

కొండమల్లేపల్లి : టీవీఎస్‌ను ఆటో ఢీ కొన్న ఘటనలో గాయపడిన వృద్ధుడు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లే నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన జినుకుల ఇద్దయ్య(60) గురువారం రాత్రి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో డాక్టర్ల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి కుమారుడు దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ రెడ్డి తెలిపారు.

‘మాతృశ్రీ’లో దంత వైద్య శిబిరం

చింతపల్లి : మండల కేంద్రంలోని మాతృశ్రీ పాఠశాలలో కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ నార్కట్‌పల్లి ఆధ్వర్యంలో 150 ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అంజన్‌గౌడ్, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వినతి

చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఓ కుటుంబంపై 30 మంది దుండగులు దాడి చేసి ఒకే కుటుంబానికి చెందిన నలుగురిని కొట్టారు. వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ బైండ్ల సంఘం నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ చంద్రశేఖర్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చింతల యాదయ్య, లక్ష్మణ్ రావు, బాలయ్య, గౌరి శంకర్, సత్యనారాయణ, భాస్కర్, శివ శంకర్, రామకృష్ణ, నర్సింహ, పరుశురాములు, యాదగిరి, సైదులు, శ్రీకాంత్, సత్యనారాయణ ఉన్నారు.

చింతపల్లి ఏఎస్ఐగా చంద్రశేఖర్

చింతపల్లి పోలీస్‌స్టేషన్‌కు ఏఎస్ఐగా సికిలంబట్ల చంద్రశేఖర్ గురువారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. వలిగొండలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన చంద్రశేఖర్ ఉద్యోగోన్నతిపై వచ్చారు.

డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

గ్రామీణ ప్రాంతాల్లోని ముదిరాజ్‌లకు డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి మొక్తాల శేఖర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సైదులు, చంద్రశేఖర్, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్

డిండి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని భారతీయ విద్యార్థి సేన ఆధ్వర్యంలో శుక్రవారం పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్టలతో విద్యార్థులకు పరీక్షలంటే భయం పోతుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు తెపారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి, బీవీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింకారు శివాజీ, వినోద్, మారుతి పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లకు ప్రత్యేక చర్యలు

● ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు

మిర్యాలగూడ రూరల్ : ఇంటి పన్నుల వసూళ్లకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మిర్యాలగూడ ఈఓపీఆర్డీ వేనేపల్లి శ్రీనివాస్‌రావు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతే 2016-17లో మండలంలో 86 శాతం ఇంటి, ఇతర పన్నులు వసూలు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా 2017-18కి సంబంధించి ఇంటి పన్నులను 100 శాతం వసూలు చేయనున్నామన్నారు. గతంలో 15 గ్రామ పంచాయతీలలో 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయడం జరిగిందన్నారు. రోజు వారిగా ఇంటి పన్నుల నివేదికను తెలియజేయాలని గ్రామ కార్యదర్శులను కోరారు.

నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

● టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అమరేందర్‌రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న అమరేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : నిరుపేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉందని టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అల్లుబెల్లి అమరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టీఆర్‌ఎస్ పట్టణ కార్యాలయంలో మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లికి చెందిన కన్నెకంటి మీనాకు రూ.60 వేలు, రుద్రారం గ్రామానికి చెందిన చిట్యాల జైహింద్ రెడ్డికి రూ.33వేలు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం కోసం సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, నాయకులు ఆవుల పీతాంబర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తలకొప్పుల సైదులు, కాల్వపల్లి లింగయ్య, గెండల గిరి, బంటు రామచంద్రు, కాశీరాం, రామస్వామి, శ్రీనివాసరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను విచారిస్తున్న ఎంఈఓ చాంప్లానాయక్

ఫీజులపేరా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దు

● ఎంఈఓ చాంప్లానాయక్

దామరచర్ల : ఫీజుల పేరా విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దని ఎంఈఓ చాంప్లానాయక్ అన్నారు. స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో ఫీజులు కట్టడం ఆలస్యమయిందని విద్యార్థులను బయట కూర్చొపెట్టారని తల్లిదండ్రులు ఎంఈకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం ఆయన పాఠశాలను తనిఖీ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని యాజమాన్యాన్ని హెచ్చరించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల పేరా ఇబ్బందులు పెడితే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.

పాడి రైతులు పశుపోషణపై దృష్టి సారించాలి



వెంకటాద్రిపాలెంలో బర్రెకు టీకా వేస్తున్న పశువైద్యాధికారి

● ఎంపీపీ జానయ్య

మిర్యాలగూడ రూరల్ : పాడి రైతులు పశు పోషణపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ జానయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాద్రిపాలెంలో పశువులకు మండల పశువైద్యాధికారులు రమేష్, రమాదేవి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతల మంజుల, ఎంపీటీసీ నాగమణి, మాజీ సర్పంచ్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

'ఫీజుల దోపిడీని అరికట్టాలి'

మిర్యాలగూడ అర్బన్ : ప్రాక్టీకల్స్ పేరుతో ఇంటర్ విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణంలో ఇంటర్ ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ పట్టణాధ్యక్షుడు రమేష్‌కు శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్, శ్రీకాంత్, నవీన్, దత్తు, పవన్, వంశీ, మురళి, రంగా పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో... పట్టణంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్, బంటు వెంకటేశ్వర్లు, రామకృష్ణగౌడ్, లక్ష్మణ్, శివ, లోకేష్, సాయి, నరేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకనే విమర్శలు

● టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు జగదీష్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్‌బాబు

మిర్యాలగూడ రూరల్ : టీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తూ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై విమర్శలు చేస్తున్నారని టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పులి జగదీష్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పార్టీ మండల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ ఏర్పాటుకు కలిసి రావాల్సిన ప్రతిపక్ష నాయకులు అర్థరహితమైన విమర్శలు చేస్తూ ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడే సూచనలు చేయాలని కోరారు. సమావేశంలో టీఆర్‌ఎస్ మండల నాయకులు పాతకోటి చిన మట్టయ్య, సైదిరెడ్డి, శారద, రవి పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషర్ సత్యబాబుకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'సమాచారహక్కు చట్టం ఫ్లెక్సీలను అనుమతించాలి'

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : మిర్యాలగూడ పట్టణ పరిధిలో సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రధాన కూడళ్ల వద్ద ఫ్లెక్సీలను అనుమతించాలని కోరుతూ సమాచార హక్కు చట్టం రక్షణ సంఘం నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సత్యబాబుకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల ఎదుట సమాచారహక్కు చట్టం ప్రాధాన్యత, ఎలా వినియోగించుకోవాలో తెలిపే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాగముల శివశంకర్, సుంకు శ్రీనివాస్, జాస్తి సుధీర్, అజయ్, శ్రీను, సాయి, ధనుంజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

13న జాగృతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

దామరచర్ల : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 13న మండలంలోని తాళ్లవీరప్పగూడెంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు జాగృతి మండలాధ్యక్షుడు బాల శ్రీనివాసనాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాల అభివృద్ధిలో భాగంగా మహిళలకు మండలస్థాయిలో ముగ్గుల పోటీలు, కబడ్డీ, క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ముగ్గుల పోటీల్లో ప్రథమబహుమతి రూ.10,016, ద్వితీయ రూ.5,016, తృతీయ రూ.3,016, నాల్గొవ రూ.1,016లు అందజేయడం జరుగుతుందన్నారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ రూ. 5,016, ద్వితీయ రూ.3,010, తృతీయ రూ.2,016, క్విజ్‌పోటీల్లో ప్రథమ రూ.2,016, ద్వితీయ రూ.1,016, తృతీయ రూ.516 అందజేయడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనే వారు 9000069678, 9133871780 నెంబర్లను సంప్రదించాలన్నారు. బహుమతులను ఈనెల 14న అందజేయడం జరుగుతుందన్నారు. పోటీల ప్రారంభానికి స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు హాజరవుతారాన్నరు. సమావేశంలో జాగృతి మండల ఉపాధ్యక్షుడు చెన్నబోయిన గోవింద్‌గౌడ్ ఉన్నారు.

నిరుపేద ఆర్యవైశ్యులకు బియ్యం పంపిణీ



బియ్యం పంపిణీ చేస్తున్న సేవాదళ్ సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య సేవా దళ్ ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు సేవాదళ్ సభ్యులు ఉచితంగా కిరాణం సరుకులు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యసేవాదళ్ పట్టణాధ్యక్షుడు కర్నాటి ప్రభాకర్ మాట్లాడుతూ సేవాదళ్ సంస్థ ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆరు విడతలుగా కిరణం సరుకులు, బియ్యం పంపిణీ చేశామన్నారు. విడుతకు ఏడు నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవాదళ్ పట్టణ ప్రధాన కార్యదర్శి మంచుకొండ సైదయ్య, గుండా నాగరాజు, శ్రీధర్, విద్యాసాగర్, పాండురంగయ్య, రాము, శ్రీనివాస్, ప్రవీణ్, శత్రయ్య, వెంకన్న, విశ్వనాథం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



మిర్యాలగూడ టౌన్ : నాలుగొవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఇన్‌చార్జి ఆర్డీఓ గోపాలరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల గేట్ ధర్నా

మిర్యాలగూడ అర్బన్ : ఎంవీ యాక్ట్ సవరణ బిల్లు రాజ్యసభలో ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యూనియన్ నాయకులు గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పాండురంగయ్య మాట్లాడుతూ ఎంవీ యాక్ట్ సవరణ బిల్లు ప్రజా రవాణా వ్యవస్థ, కార్మికులను నిర్వీర్యం చేసేందుకే అన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, కె.వి.రెడ్డి, బాబురావు, పూర్ణ, జానకిరెడ్డి, శ్రీను, సుదర్శన్, సైదులు, పాష తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్టాండ్‌లో గేట్ ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

విద్యుత్ ధగధగలు..

● రూ.6.49కోట్లతో సమీకృత విద్యుత్ అభివృద్ధి పథకం అమలు ● దేవరకొండలో మొదలైన పనులు


దేవరకొండ పట్టణంలోని ముఖ్య కూడలి

దేవరకొండ, నమస్తేతెలంగాణ : ''అదనంగా మరో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం.. కొత్త లైన్ల ఏర్పాటు.. పాత లైన్ల పునరుద్ధరణ.. విరిగిన స్తంభాల స్థానంలో కొత్త వాటి అమరిక.. నలుమూలలా వందల సంఖ్యలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు.. దేవరకొండ పట్టణంలో సమీకృత విద్యుత్ అభివృద్ధి పథకం(ఐపీడీఎస్) కింద రూ.6.49కోట్ల వ్యయంతో ప్రభుత్వం చేపడుతున్న విద్యుదీకరన పనులివి. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని హుజూర్‌నగర్‌లో రూ.5.08కోట్లతో, చౌటుప్పల్‌లో రూ.6.13కోట్ల వ్యయంతో ఐపీడీఎస్ పథకం కింద పనులు జరుగుతుండగా.. తాజాగా.. దేవరకొండ పట్టణంలో రూ.6.49కోట్లతో చేపడుతున్న విద్యుదీకరణ పనులు కొద్దిరోజుల క్రితమే ప్రారంభం అయ్యాయి. పనులు పూర్తయితే పట్టణంలో కరెంట్ కష్టాలు శాశ్వతంగా తీరినట్లే.''

దినదినాభివృద్ధి చెందుతున్న దేవరకొండ పట్టణం సరసన మరో అభివృద్ధి నగ వచ్చి చేరింది. నాణ్యమైన విద్యుత్ సరఫరా కలను ఇక్కడి ప్రజానీకం సాకారం చేసుకుంటోంది. సమీకృత విద్యుత్ అభివృద్ధి పథకానికి ఉమ్మడి జిల్లాలో హుజూర్‌నగర్, చౌటుప్పల్ పట్టణాలు ఎంపిక కాగా దేవరకొండ పట్టణం సైతం ఆ భాగ్యాన్ని దక్కించుకుంది. ఇందకు సంబంధించి రూ.6.49కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మంత్రులు హరీష్‌రావు, నాయిని నర్సింహారెడ్డితో కలిసి డిసెంబర్ 30న శంకుస్థాపన చేశారు. కొద్దిరోజుల క్రితమే పనులు ప్రారంభానికి నోచుకోగా ప్రస్తుతం ఎల్‌టీ లైనింగ్‌కు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ల కోసం కొన్నిచోట్ల దిమ్మెలు కూడా పూర్తయ్యాయి.

కరెంట్ కష్టాలకు చరమగీతం

దేవరకొండ పట్టణంలో సుమారు 14వేలకు పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 8వేలకు పైగా గృహావసరాలకు సంబంధించినవి ఉండగా మరో 5000 వరకు వ్యాపార సంబంధిత కనెక్షన్లు, 1000 వరకు పరిశ్రమలకు సంబంధించిన కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం 140 ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అయితే దశాబ్దాల క్రితం వేసిన విద్యుత్ లైన్లతో నిత్యం సమస్యలు ఎదురవుతున్నాయి. కరెంటు స్తంభాలు శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇళ్ల మీది నుంచి వెళ్తున్న విద్యుత్ లైన్లతోపాటు, తెగిపడుతున్న తీగల కారణంగా స్థానికులు భయంభయంగా గడపాల్సి వస్తోంది. ఏ చిన్నపాటి వర్షం, గాలి దుమారం వచ్చినా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. లోవోల్టేజీ, విద్యుత్ సరఫరాలో తరచూ ఏర్పడుతున్న అంతరాయం వంటి సమస్యలు ప్రజానీకాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఐపీడీఎస్ పథకం కింద చేపడుతున్న విద్యుదీకరణ పనుల కారణంగా కరెంట్ కష్టాలకు చరమగీతం పాడినట్లే. అదనంగా 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు, 11కేవీ లైన్లు, పాత లైన్ల స్థానంలో కొత్త లైన్ల ఏర్పాటు వంటి విద్యుదీకరణ పనులు చేపడుతున్నారు. ఈ పనులు పూర్తయితే దశాబ్దాల నాటి కరెంటు కష్టాల నుంచి పట్టణ ప్రజానీకానికి విముక్తి కలుగుతుంది.

చేపడుతున్న విద్యుదీకరణ పనులివే..

- రూ.1.50కోట్ల వ్యయంతో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం
- రూ.50లక్షల వ్యయంతో 8వేల కిలో వార్ట్స్ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు.
- రూ.2.30లక్షల విలువ గల 100కేవీ విద్యుత్ సామర్థ్యం గల 100 ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు.
- రూ.35లక్షల వ్యయంతో 10కి.మీ. మేర 11కేవీ విద్యుత్ లైన్.
- రూ.17.50లక్షల వ్యయంతో 5కి.మీ.మేర ఎల్‌టీ లైన్
- రూ.36లక్షల వ్యయంతో 2కి.మీ. మేర అండర్ లైన్ ఏర్పాటు.
- రూ.63లక్షల వ్యయంతో కిలోమీటర్ మేర పాత లైన్ల స్థానంలో కొత్త లైన్ల అమరిక.
- రూ.70వేల విలువ గల 40 సోలార్ ప్లాంట్లను ప్రభుత్వ కార్యాలయాలపై ఏర్పాటు చేస్తారు.
- డిటిఆర్‌ల వద్ద రూ.20వేల విలువ గల 200 మీటర్లను, ఫీడర్స్ వద్ద రూ.20వేల విలువ గల 10మీటర్లను, ప్రభుత్వ కార్యాలయాల్లో రూ.9వేల విలువ గల 150 మీటర్లను బిగిస్తారు.
- రూ.2వేల విలువ గల 1,025 మంది అర్హులైన లబ్ధిదారులకు గృహావసరాలకు సంబంధించిన విద్యుత్ మీటర్ల పంపిణీ

మార్చి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు




దేవరకొండ పట్టణంలో ఐపీడీఎస్ పథకం కింద పనులు ప్రారంభమయ్యాయి. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మార్చి నాటికి పూర్తిస్థాయిలో పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. పనులు పూర్తయ్యాక లోవోల్టేజీ, విద్యుత్ సరఫరా అంతరాయం వంటి సమస్యలు చాలావరకు తీరుతాయి.

– సీతారాములు, ట్రాన్స్‌కో ఏఈ,
దేవరకొండ మండలం

నేడు ఆదినారాయణరెడ్డి అంత్యక్రియలు

● 13రోజుల తర్వాత ఆస్ట్రేలియా నుంచి స్వగ్రామానికి చేరనున్న భౌతికకాయం
● ఇంజవారిగూడెంలో ఏర్పాట్లు ● కన్నీరు మున్నీరవుతున్న కుటుంబసభ్యులు, బంధువులు


కుటుంబసభ్యులతో ఆదినారాయణరెడ్డి

నేరేడుచర్ల : తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఆస్ట్రేలియాలోని సిడ్నీలో డిసెంబర్ 24న మృతి చెందిన నేరేడుచర్ల మండలం ఇంజవారిగూడెం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కోట ఆదినారాయణరెడ్డి అంత్యక్రియాలను స్వగ్రామంలో శనివారం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు నిర్వహించడానికి బంధువులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. తీవ్ర జ్వరం ఉందని దవాఖానకు వెళ్తానని భార్య శిరీషకు ఫోన్ చేసి చెప్పిన ఆదినారాయణరెడ్డి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆయన భౌతికాయాన్ని ఆస్ట్రేలియా నుంచి మనదేశానికి రప్పించేందుకు ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు ఆస్ట్రేలియా నుంచి శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కుటుంబ సభ్యులకు ఆయన భౌతికకాయాన్ని అప్పగించినట్లు సమాచారం. ఆదినారాయణరెడ్డి మృతదేహన్ని చూడటానికి దాదాపు రెండు వారాలుగా భార్య, కవలలైన ఇద్దరు కుమార్తెలు, కుటుంబ సభ్యులు, బంధువులు నిరీక్షిస్తూ కన్నీరుమున్నీరవుతున్నారు. రెండు మూడు రోజుల్లో వచ్చి కుటుంబ సభ్యులను ఆస్ట్రేలియాకు తీసుకెళ్లేందుకు వీసాలు పూర్తి చేసిన ఆదినారాయణరెడ్డి మృతి చెంది పార్థివదేహంగా తిరిగిరావడంతో కుటుంబ సభ్యుల కన్నీటి రోధనలు పలువురి హృదయాలను కలిచివేసింది.

18 నుంచి ఎంసీఏ, ఎంబీఏ సెమిస్టర్ పరీక్షలు

ఎంజీ యూనివర్సిటీ: ఎంజీయూ పరిధిలోని ఎంసీఏ, ఎంబీఏ, ఐపీసీ కోర్సుల 1,3వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల18 నుంచి నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డా. ఆకుల రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను www. mguniversity.ac.inలో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు గమనించి పరీక్షలకు హాజరు కావాలని సూచించారు.

పలువురు సీఐలకు స్థానచలనం

నల్లగొండక్రైం: జిల్లాలోని పలువురు సీఐలకు స్థానచలనం కలిగిస్తూ ఆశాఖ ఉన్నతాధికారులు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో నల్లగొండ వన్‌టౌన్ సీఐగా పనిచేస్తున్న శ్రీనివాస్‌ను హైదరాబాద్ రేంజి ఆఫీస్‌కు బదిలీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జి.సత్యంను నల్లగొండ జిల్లా స్పెషల్ బ్రాంచికి, హైదరాబాద్ ఇంటెలిజెన్స్‌లో పని చేస్తున్న కె. రవికుమార్‌ను నల్లగొండ వన్‌టౌన్‌కు, హైదరాబాద్ విజిలెన్స్‌లో పనిచేస్తున్న వై. రవీందర్‌ను సాగర్‌కు బదిలీచేస్తు ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.

వాట్సప్ స్నేహం.. సేవకు మార్గం

- ఆపదలో రక్తం అందించేందుకు సోషల్ మీడియాలో ఒక్కటయ్యారు...
- నాలుగు నెలల వ్యవధిలో 50 మందికి రక్తం అందించారు..
- ప్లేట్‌లెట్స్ ఇవ్వడంపై విస్తృత ప్రచారం.. ఇప్పటికే ఓ పేషెంట్‌కు దానం
- 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' పేరుతో వాట్సప్ గ్రూప్ నిర్వహిస్తున్న పాతికేళ్ల యువ 'రక్తం'

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడుతూ చిక్కుల్లో పడి చివరకు ఊచలు లెక్కించడం.. స్నేహం పేరుతో కొత్త పరిచయాలు చేసుకుంటూ చివరకు జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్న ఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. ఇలాంటి తరుణంలో సామాజిక సేవా దృక్పథం కలిగిన కొందరు యువకులు ముందుకొచ్చారు. సోషల్ మీడియా ద్వారా ఒక్కటయ్యారు. ప్రమాదాల్లో గాయాలైన వారికి, గర్భిణులకు రక్తం అందజేస్తున్నారు 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ సభ్యులు. ప్లేట్‌లెట్స్ సైతం దానం చేయాలని ప్రచారం చేస్తూ ఓ పేషెంట్‌కు ప్లేట్‌లెట్స్‌ను అందించడం విశేషం. ఓ వైపు కుటుంబాన్ని పోషించేందుకు వివిధ వృత్తులను ఎంచుకున్న 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ యువకులు సమాజ సేవకు తగిన సమయం కేటాయిస్తూ ఆపదలో ఉన్న వారికి చేయూతను అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు సుమారు 350 మంది కలిగిన ఈ గ్రూపులో సభ్యులు అందిస్తున్న సేవలపై ప్రత్యేక కథనం.

– మిర్యాలగూడ రూరల్



రక్తదానం చేసే వారి వివరాల నమోదు, రక్త పరీక్షల శిబిరం ఏర్పాటు చేసిన సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు (ఫైల్)

మిర్యాలగూడ పట్టణంలోని బంగారు గడ్డ నివాసి బొడ్డు నరేష్ ప్రైవేట్ ఫైనాన్స్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితుని కుటుంబ సభ్యులలో ఒకరికి ఆపరేషన్ సమయంలో రక్తం కావాల్సి ఉంది. రక్తం కోసం పలువురిని సంప్రదించినా స్పందన రాలేదు. మొత్తానికి ఆపద నుంచి గట్టెక్కారు. రక్తం అవసరాన్ని గుర్తించిన నరేష్ వివిధ రంగాల్లో ఉన్న తన స్నేహితులకు ఈ విషయం తెలిపి నాలుగు నెలల క్రితం 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్‌ను క్రియేట్ చేసి అవసరమైన వారికి రక్త దాతల సహకారంతో రక్తాన్ని అందిస్తున్నారు. తరచూ బ్లడ్ డోనర్స్, రక్త పరీక్షల శిబిరాలు నిర్వహించి రక్తదాతల పేర్లు సేకరించడంతో పాటు రక్త దానం చేస్తున్నారు.

రక్తం అవసరమని పోస్టు పెడితే క్షణాల్లో రక్త దాతలు సిద్ధం

'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్‌లో గర్భిణి, చిన్న పిల్లలతో పాటు ఇతరులకు రక్తం అవసరముందని పోస్టు పెట్టిన క్షణాల్లో రక్తం ఇచ్చేందుకు దాతలు ముందుకొస్తున్నారు. రక్తం అవసరమైన వారిని కలిసి రక్తం అందిస్తున్నారు. నాలుగు నెలల కాలంలోనే సుమారు 55 మందికి ఈ గ్రూపు సభ్యులు రక్తం ఇవ్వడం విశేషం. మిర్యాలగూడ, హైదరాబాద్, నల్లగొండతో పాటు ఇతర ప్రాంతాల వారికి రక్తం అందిస్తుంటం గమనార్హం.

ప్లేట్ లెట్స్ దానం..

డెంగ్యూ, ఇతర ప్రమాదకర అనారోగ్య పరిస్థితుల్లో ప్లేట్‌లెట్స్ తగ్గి మృత్యువాత పడుతున్న విషయాన్ని గుర్తించిన వాట్సప్ గ్రూప్ అడ్మిన్ నరేష్ ప్లేట్‌లెట్స్‌ను దానం చేయడంపై తన గ్రూప్ ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నాడు. ఈ తరుణంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన సైదులు ఆపదలో ఉన్న పేషెంట్‌కు ప్లేట్‌లెట్స్‌ను అందించి వితరణ చాటుకున్నాడు.


రక్తదానం చేస్తున్న వాట్సప్‌గ్రూపు సభ్యుడు సాయి

సోషల్ మీడియాను సేవకే ఉపయోగించాలి



ఎంతో మంది రక్తం అందక చనిపోతున్నారు. 18 నుంచి 60 ఏళ్ల వయసు లోపు వ్యక్తులు 45 కిలోలకు మించి బరువు కలిగి ఉంటే మూడు నెలలకు ఒకసారి రక్తం దానం చేయడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. అందుకే సహచర ఉద్యోగులను, వివిధ రంగాల్లో ఉన్న స్నేహితులను వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒక్కటి చేసి రక్తదానం, ప్లేట్ లెట్స్ ప్రాధాన్యాన్ని తెలిపి అవసరమైన వారికి అందిస్తున్నాం. యువత సోషల్ మీడియాను సేవ చేసేందుకు ఉపయోగించాలి.

– బొడ్డు నరేష్, 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' వాట్సాప్ గ్రూప్ అడ్మిన్, మిర్యాలగూడ

ఫోన్ చేయగానే దవాఖానకు వెళ్తాం..



మన వంతుగా ఇతరులకు ఏదైనా సహాయం చేయాలనే ఆలోచన వచ్చింది. ఈ క్రమంలోనే మా స్నేహితుడు నరేష్ రక్తదానం చేస్తే ప్రాణాలను కాపాడే విధంగా ఉంటుందని చెప్పారు. దీంతో వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకున్నం. రక్తం అవసరమై వారు ఫోన్ చేయగానే దవాఖానకు చేరుకుని ఇస్తున్నం.

– పి.అజయ్, మొబైల్ దుకాణం యజమాని, మిర్యాలగూడ

సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకుంటున్నం



వాట్సాప్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియాను టైంపాస్ కోసం వాడటం సరైన విధానం కాదు. అవసరమైన సమాచారం చేరవేసేందుకు, యువత బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు ఉపయోగించాలి. ప్రస్తుతం 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ ద్వారా రక్తం ఇస్తున్నాం.

– శేఖర్‌రెడ్డి

సేవ చేసేందుకు ముందుకు రావాలి



యువత తమ పరిధిలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రయత్నించాలి. ఆర్థికమైన భారం పడకుండా సేవ చేసేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. గ్రామాలలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో ఇతర సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకు రావాలి.

– గణేష్, ప్రైవేట్ ఉద్యోగి

రెండువారాలకు ఒకసారి ప్లేట్‌లెట్లు ఇవ్వవచ్చు



సాధారణంగా వ్యక్తిలో 1,50,000 నుంచి 5 లక్షల వరకు ప్లేట్స్‌లెట్స్ ఉంటాయి. వాటి జీవితకాలం ఐదు రోజులు. ఆరోగ్య వంతుల నుంచి 1 లక్ష ప్లేట్ లెట్స్ తీసుకోవచ్చు. రెండు వారాలకు ఒకసారి ప్లేట్‌లెట్స్ అవసరమైన వారికి ఇవ్వవచ్చు.

– డాక్టర్ మువ్వా రామారావు, మిర్యాలగూడ

సందడే.. సందడి..

- లతీఫ్‌షా ఉర్సుకు భక్తుల తాకిడి..
- కొనుగోళ్ల తో కిక్కిరిసిన దుకాణాలు
- దర్గాను సందర్శించుకున్న హిందూ, ముస్లింలు



నేడు ఖవ్వాలి..

సయ్యద్ లతీఫ్‌షా ఖాద్రి ఉర్సులో భాగంగా శనివారం రాత్రి ఖవ్వాలి నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటల నుంచి ఈ ప్రత్యేక కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మత సామరస్యానికి ప్రతికగా హిందూ, ముస్లింలు తరలివస్తారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలో సయ్యద్ లతీఫ్లాషా ఖాద్రి ఉర్సులో మత సామరస్యం వెల్లివిరిసింది. రెండో రోజైన శుక్రవారం సందడి నెలకొంది. ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో హిందూ, ముస్లింలు తరలివచ్చారు. గుట్టపైకి వెళ్లి దర్గాను సందర్శించుకున్నారు. మరోవైపు గుట్ట కింద పరిసరాలు దుకాణాల్లో కొనుగోళ్ల తో కిక్కిరిసిపోయాయి. సర్కస్‌లో పట్టణవాసులు ఆనందంగా గడిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు సందడి చేశారు.

– నల్లగొండకల్చరల్







జీవచ్ఛవంలా..

- వెన్నెముక విరగడంతో 8ఏళ్లుగా మంచానికే పరిమితం
- కుటుంబాన్ని పోషించలేని దుర్భర స్థితి
- ఆర్థికస్థోమత లేక అవస్థలు
- కూలి పనులతో కుటుంబాన్ని సాకుతున్న ఇల్లాలు
- దాతలు ఆదుకోవాలని దంపతుల వేడుకోలు

రమావత్ నాగునాయక్‌ది నిరుపేద కుటుంబం. అయినా కూలి పనులు చేసుకుంటూ భార్య, ముగ్గురు పిల్లలను సాకుతూ ఆనందంగా జీవనం గడుపుతున్నారు. ఇలాంటి తరుణంలో అనుకోని ప్రమాదంలో నాగునాయక్ తీవ్ర గాయాలపాలయ్యాడు. వెన్నెముఖ విరిగింది. నడుము చచ్చుబడింది. దవాఖానలకు తిరిగారు. అయినా నయం కాలేదు. కార్పొరేట్ వైద్యం పొందలేక అసహాయతలో ఉండిపోయారు. ముదిరి పాకాన పడి నేడు మంచానికే పరిమితమై జీవచ్ఛవంలా మిగిలాడు.

– తిరుమలగిరి(సాగర్)


మంచానికే పరిమితమైన నాగునాయక్‌కు అన్నం తినిపిస్తున్న భార్య సునిత


నాగునాయక్, ఇద్దరు కూతుళ్లు

తిరుమలగిరి (సాగర్) మండలంలోని ఎర్రచెర్వు తండాకు చెందిన 35 సంవత్సరాల వయసు గల రమావత్ నాగునాయక్ కూలి పనులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతడికి ఎల్లాపురం తండాకు చెందిన సరితతో 15ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక బాబు కలిగారు. పెద్ద కుమార్తె ప్రత్యూష ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. రెండో కుమార్తె సింధుప్రియ అనారోగ్యంతో బాధపడుతోంది. కుమారుడు మూడో తరగతి చదువుతన్నాడు. రోజూ కూలిపనులతో వచ్చే దాంతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇంటిల్లిపాదీ ఆనందంగా గడుపుతున్నారు. ఎనిమిది సంవత్సరాల క్రితం ఒకరోజు నాగునాయక్ నాగార్జునసాగర్‌లోని భవన నిర్మాణ పనుల కోసం గ్రామస్తులతో కలిసి కూలిపనులకు వెళ్లాడు. అక్కడే మూడో అంతస్థులో నుంచి స్లాబు (పరంజాలు) కూలడంతో పైనుంచి నేలపై పడ్డాడు. ఈ ప్రమాదంలో నాగునాయక్ నడుము వెన్నెముక, పక్కటెముకలు విరిగాయి. వైద్యం కోసం హైదరబాద్ లోని ఓ దవాఖానకు తీసుకెళ్లి వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం చేయించుకోలేక అలాగే ఉండిపోయారు. అప్పటి నుంచి జబ్బు ముదిరి మంచానికే పరిమితమయ్యాడు.

మంచానికే పరిమితం

నిరుపేద కుటుంబం కావడంతో, ఆ రోజుల్లో మెరుగైన వైద్యం చేయించుకునే స్థోమతలేక నాగునాయక్‌కు నామమాత్రపు చికిత్సతో సరిపెట్టుకున్నారు. కొద్ది కాలానికి కాళ్లు, చేతులు పనిచేయకుండా పోయాయి. దీంతో నాగు మంచానికే పరిమిత కావాల్సి వచ్చింది. ఈ దశలో నాగునాయక్ భార్య సునిత కూలి పనులు చేసి వచ్చిన దాంతో కుటుంబాన్ని పోషిస్తోంది. నాగుకు ప్రతినెలా మందులను కొనుగోలు చేసి, పిల్లల చదువులకు ఫీజులు చెల్లించలేక దీనస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటు భర్తకు సేవలు చేస్తూ, పిల్లలను సాకుతూ కన్నీటితో సునీత కాలం వెళ్లదీస్తోంది.

కూతురుకు గుండెజబ్బు

నాగునాయక్ మంచాన పడి అసహాయస్థితిలో ఉండగా, నాగు రెండోకూతురు సింధుప్రియా అనారోగ్యానికి గురికావడంతో 2014లో గుండె ఆపరేషన్ చేయించారు. వైద్యం ఖర్చుల కోసం ఇప్పటికి రూ.10లక్షల వరకు ఖర్చు చేశారు. ఉన్న ఎకరం పొలం అమ్మి ఇప్పటి వరకు తండ్రి, కూతుళ్లకు వైద్యం చేయించారు. ఇక స్థోమత లేదు. ప్రస్తుతం వైద్యం చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాతలు స్పందించి తమకు సహాయం చేస్తే మెరుగైన వైద్యం చేయిస్తానని ఆ దంపతులు ధీనంగా వేడుకుంటున్నారు.

ఏద్వని రోజంటూ లేదు



మాది నిరుపేద కుటుంబం, నా భర్తకు మంచానికే పరిమితమైంది. నాబిడ్డ సింధుప్రియకు గుండె ఆపరేషన్ అయింది. వారిద్దరి వైద్యం కోసం ఉన్న ఎకరం అమ్మాము. చేసిన అప్పులు తీరేదారిలేదు. నిత్యం కూలిపనులతో ఇంటిని పోషించుకుంటున్నా. మెరుగైన వైద్యం చేయించాలన్నా, కుటుంబం గడవాలన్నా మనసున్న మారాజులు ఆదుకోవాలని చేతులెత్తి వేడుకుంటున్నా. ప్రభుత్వం కూడా మాకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలి.

– సునిత, నాగునాయక్ భార్య

దాతలు సంప్రదించాల్సిన నెంబర్లు


సెల్ నెంబర్ : 9985966925
ఎస్‌బీఐ ఖాతా నెంబర్ : 37039072332
ఐఎఫ్‌సీ కోడ్ నెంబర్ : SBHY0020172

వృథా కానీయకు.. ఈ జీవితం



- ఒత్తిడితో పెరుగుతున్న ఆత్మహత్యలు
- బాధితులకు వెన్నుదన్నుగా నిలవాలి
- అదే విషాద ఘటనలకు అడ్డుకట్ట

మేళ్లచెర్వు : ఒకటే జననం.. ఒకటే మరణం.. గెలుపు పొందే వరకు అలుపు లేదు మనకు.. అన్నారో సినీ కవి. ప్రతి ఓటమినీ విజయానికి నిచ్చెనగా మలుచుకుంటేనే జీవితం సాకారమవుతుంది. ఇంటాబయట కలిగే ఒత్తిళ్లతో తీవ్ర ఆవేశాలకులోనై విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటే అంతకు మించిన పిచ్చిపని మరోటి ఉండదు. బాధాకరమైన విషయం ఏమిటంటే తెలిసీ తెలియని వయసులో విద్యార్థులు కృత్రిమ ఒత్తిళ్లతో కన్నుమూస్తుంటే, పెద్ద వయస్కులు ఆర్థిక ఇబ్బందులతో చనిపోతున్నారు. యువతీ యువకులు ప్రేమ ఆకర్షణలో క్షణికావేశానికిలోనై విలువైన ప్రాణాలను తీసుకుంటూ తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. చనిపోతుంది ఎవరైనా ప్రాణం ఎంతో విలువైంది. విద్యార్థుల చదువుల సమయంలో తల్లిదండ్రులు, రైతుల సాగులో ప్రభుత్వం, యువతీ యువకులు ప్రేమ వ్యవహారాల్లో పెద్దలు.. పెద్దన్నల పాత్ర పోషిస్తే విషాదర ఘటనలు తొంగిచూడకుండా చేయొచ్చు.



ఇవీ కారణాలు..

- ప్రతికూల ఉద్వేగాలైన అభద్రత, ఒత్తిడి, భయం, అశాంతి, నిరాశ, నిస్పృహ వంటి మానసిక కారణాలు.
- ఓటమి, అవమానం, సున్నితమైన, తీక్షణమైన మనోభావాలకు భంగం వాటిల్లడం.
- ఉద్రేకపూరకమైన మనస్థత్వం.
- మానసిక వ్యాధులు, భ్రమలు

ఇవీ నష్టాలు..

- ఆత్మహత్యలతో ఎంతో విలువైన జీవితం అర్ధంతరంగా ముగిసిపోతుంది.
- కుటుంబాన్ని పోషించే వ్యక్తులు ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబం దిక్కుతోచనిదిగా మారుతుంది.
- చదువుకున్న యవతీ యువకులు బలవన్మరణానికి పాల్పడితే వారి తల్లిదండ్రులకు తీరని వేదన మిగుల్చుతుంది.
- దేశం విలువైన మానవ వనరులను కోల్పోతుంది.

ఇలా చేస్తే మేలు..

- ప్రభుత్వ పరంగా పలు రూపాల్లో చర్యలను తీసుకోవడం ద్వారా ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయొచ్చు.
- రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు వారికి అన్ని రకాలుగా సహకారం అందించాలి. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేలా చూడటం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పరిహారం అందించడం తదితరాలతో నష్టనివారణ చేయొచ్చు.
- యువత ప్రేమ అనే ఆకర్షణలో పడి ఆ మోజులో సమస్యల్లో చిక్కుకుంటున్నారు. ప్రేమ విఫలం కావడం, పెద్దలు అంగీకరించకపోవడం లాంటి కారణాలతో యువతీ యువకులు విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. కౌన్సెలింగ్ ద్వారా ఈ సమస్యలను రూపుమాపొచ్చు.
- కార్పొరేట్ విద్య, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్కుల ఒత్తిడి కారణంగా విద్యార్థులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రశాంతంగా ఉంటూ సానుకూల ధోరణితో ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చు. అలాంటి ఒత్తిడులను తగ్గించడం ద్వారా పిల్లలకు తల్లిదండ్రులు మేలు చేసిన వారవుతారు.

మీకు తెలుసా?

- ఏటా ప్రపంచవ్యాప్తంగా 16లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.
- జాతీయ నేర విభాగం గణాంకాల ప్రకారం మన దేశంలో ఏటా 1.35 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.
- దేశంలో ప్రతి గంటకు సరాసరి ఆత్మహత్యలు 15. యేటా పురుషులు 242 మంది, మహిళలు 120 మంది చనిపోతున్నారు.
- 15-20 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న వారే యేటా 48వేలమంది ఈ అఘాయిత్యాలతో చనిపోతున్నారు.
- దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల్లో యేటా 5-7శాతం కళాశాలల పరిధిలోనివే.

కొన్ని జాగ్రత్తలతో ఆత్మహత్యల నివారణ



అనుమానితులను ఒంటరిగా ఉంచొద్దు. ప్రతిక్షణం వారిని గమనిస్తూ ఉండాలి. ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రమాదకర వస్తువులకు దగ్గరగా ఉండకుండా చూసుకోవాలి. ఆరోగ్య సంబంధ, మానసిక సమస్యలతో బాధపడుతున్న వారి విషయంలో వైద్యుల, మానసిక నిపుణుల సలహాలు తీసుకోవాలి. కుటుంబ వాతావరణం ఆనందంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలి. పాఠశాలల్లో, కళాశాలల్లో స్కూల్ కౌన్సిలర్లను నియమించడం ద్వారా విద్యార్థులను మంచి ఆలోచనలతో ముందుకెళ్లేలా చేయొచ్చు.

– చారుగుండ్ల రాజశేఖర్, మానసిక విశ్లేషకులు, దొండపాడు, మేళ్లచెర్వు మండలం

- ఆపదలో రక్తం అందించేందుకు సోషల్ మీడియాలో ఒక్కటయ్యారు...
- నాలుగు నెలల వ్యవధిలో 50 మందికి రక్తం అందించారు..
- ప్లేట్‌లెట్స్ ఇవ్వడంపై విస్తృత ప్రచారం.. ఇప్పటికే ఓ పేషెంట్‌కు దానం
- 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' పేరుతో వాట్సప్ గ్రూప్ నిర్వహిస్తున్న పాతికేళ్ల యువ 'రక్తం'

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడుతూ చిక్కుల్లో పడి చివరకు ఊచలు లెక్కించడం.. స్నేహం పేరుతో కొత్త పరిచయాలు చేసుకుంటూ చివరకు జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్న ఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. ఇలాంటి తరుణంలో సామాజిక సేవా దృక్పథం కలిగిన కొందరు యువకులు ముందుకొచ్చారు. సోషల్ మీడియా ద్వారా ఒక్కటయ్యారు. ప్రమాదాల్లో గాయాలైన వారికి, గర్భిణులకు రక్తం అందజేస్తున్నారు 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ సభ్యులు. ప్లేట్‌లెట్స్ సైతం దానం చేయాలని ప్రచారం చేస్తూ ఓ పేషెంట్‌కు ప్లేట్‌లెట్స్‌ను అందించడం విశేషం. ఓ వైపు కుటుంబాన్ని పోషించేందుకు వివిధ వృత్తులను ఎంచుకున్న 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ యువకులు సమాజ సేవకు తగిన సమయం కేటాయిస్తూ ఆపదలో ఉన్న వారికి చేయూతను అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు సుమారు 350 మంది కలిగిన ఈ గ్రూపులో సభ్యులు అందిస్తున్న సేవలపై ప్రత్యేక కథనం.

– మిర్యాలగూడ రూరల్

వాట్సప్ స్నేహం.. సేవకు మార్గం



రక్తదానం చేసే వారి వివరాల నమోదు, రక్త పరీక్షల శిబిరం ఏర్పాటు చేసిన సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు (ఫైల్)

మిర్యాలగూడ పట్టణంలోని బంగారు గడ్డ నివాసి బొడ్డు నరేష్ ప్రైవేట్ ఫైనాన్స్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితుని కుటుంబ సభ్యులలో ఒకరికి ఆపరేషన్ సమయంలో రక్తం కావాల్సి ఉంది. రక్తం కోసం పలువురిని సంప్రదించినా స్పందన రాలేదు. మొత్తానికి ఆపద నుంచి గట్టెక్కారు. రక్తం అవసరాన్ని గుర్తించిన నరేష్ వివిధ రంగాల్లో ఉన్న తన స్నేహితులకు ఈ విషయం తెలిపి నాలుగు నెలల క్రితం 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్‌ను క్రియేట్ చేసి అవసరమైన వారికి రక్త దాతల సహకారంతో రక్తాన్ని అందిస్తున్నారు. తరచూ బ్లడ్ డోనర్స్, రక్త పరీక్షల శిబిరాలు నిర్వహించి రక్తదాతల పేర్లు సేకరించడంతో పాటు రక్త దానం చేస్తున్నారు.

రక్తం అవసరమని పోస్టు పెడితే క్షణాల్లో రక్త దాతలు సిద్ధం

'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్‌లో గర్భిణి, చిన్న పిల్లలతో పాటు ఇతరులకు రక్తం అవసరముందని పోస్టు పెట్టిన క్షణాల్లో రక్తం ఇచ్చేందుకు దాతలు ముందుకొస్తున్నారు. రక్తం అవసరమైన వారిని కలిసి రక్తం అందిస్తున్నారు. నాలుగు నెలల కాలంలోనే సుమారు 55 మందికి ఈ గ్రూపు సభ్యులు రక్తం ఇవ్వడం విశేషం. మిర్యాలగూడ, హైదరాబాద్, నల్లగొండతో పాటు ఇతర ప్రాంతాల వారికి రక్తం అందిస్తుంటం గమనార్హం.

ప్లేట్ లెట్స్ దానం..

డెంగ్యూ, ఇతర ప్రమాదకర అనారోగ్య పరిస్థితుల్లో ప్లేట్‌లెట్స్ తగ్గి మృత్యువాత పడుతున్న విషయాన్ని గుర్తించిన వాట్సప్ గ్రూప్ అడ్మిన్ నరేష్ ప్లేట్‌లెట్స్‌ను దానం చేయడంపై తన గ్రూప్ ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నాడు. ఈ తరుణంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన సైదులు ఆపదలో ఉన్న పేషెంట్‌కు ప్లేట్‌లెట్స్‌ను అందించి వితరణ చాటుకున్నాడు.


రక్తదానం చేస్తున్న వాట్సప్‌గ్రూపు సభ్యుడు సాయి

సోషల్ మీడియాను సేవకే ఉపయోగించాలి



ఎంతో మంది రక్తం అందక చనిపోతున్నారు. 18 నుంచి 60 ఏళ్ల వయసు లోపు వ్యక్తులు 45 కిలోలకు మించి బరువు కలిగి ఉంటే మూడు నెలలకు ఒకసారి రక్తం దానం చేయడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. అందుకే సహచర ఉద్యోగులను, వివిధ రంగాల్లో ఉన్న స్నేహితులను వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒక్కటి చేసి రక్తదానం, ప్లేట్ లెట్స్ ప్రాధాన్యాన్ని తెలిపి అవసరమైన వారికి అందిస్తున్నాం. యువత సోషల్ మీడియాను సేవ చేసేందుకు ఉపయోగించాలి.

– బొడ్డు నరేష్, 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' వాట్సాప్ గ్రూప్ అడ్మిన్, మిర్యాలగూడ

ఫోన్ చేయగానే దవాఖానకు వెళ్తాం..



మన వంతుగా ఇతరులకు ఏదైనా సహాయం చేయాలనే ఆలోచన వచ్చింది. ఈ క్రమంలోనే మా స్నేహితుడు నరేష్ రక్తదానం చేస్తే ప్రాణాలను కాపాడే విధంగా ఉంటుందని చెప్పారు. దీంతో వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకున్నం. రక్తం అవసరమై వారు ఫోన్ చేయగానే దవాఖానకు చేరుకుని ఇస్తున్నం.

– పి.అజయ్, మొబైల్ దుకాణం యజమాని, మిర్యాలగూడ

సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకుంటున్నం



వాట్సాప్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియాను టైంపాస్ కోసం వాడటం సరైన విధానం కాదు. అవసరమైన సమాచారం చేరవేసేందుకు, యువత బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు ఉపయోగించాలి. ప్రస్తుతం 'సేవ్ లైఫ్ బ్లడ్ డోనర్స్' గ్రూప్ ద్వారా రక్తం ఇస్తున్నాం.

– శేఖర్‌రెడ్డి

సేవ చేసేందుకు ముందుకు రావాలి



యువత తమ పరిధిలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రయత్నించాలి. ఆర్థికమైన భారం పడకుండా సేవ చేసేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. గ్రామాలలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో ఇతర సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుకు రావాలి.

– గణేష్, ప్రైవేట్ ఉద్యోగి

రెండువారాలకు ఒకసారి ప్లేట్‌లెట్లు ఇవ్వవచ్చు



సాధారణంగా వ్యక్తిలో 1,50,000 నుంచి 5 లక్షల వరకు ప్లేట్స్‌లెట్స్ ఉంటాయి. వాటి జీవితకాలం ఐదు రోజులు. ఆరోగ్య వంతుల నుంచి 1 లక్ష ప్లేట్ లెట్స్ తీసుకోవచ్చు. రెండు వారాలకు ఒకసారి ప్లేట్‌లెట్స్ అవసరమైన వారికి ఇవ్వవచ్చు.

– డాక్టర్ మువ్వా రామారావు, మిర్యాలగూడ

సందడే.. సందడి..

- లతీఫ్‌షా ఉర్సుకు భక్తుల తాకిడి..
- కొనుగోళ్లతో కిక్కిరిసిన దుకాణాలు
- దర్గాను సందర్శించుకున్న హిందూ, ముస్లింలు



నల్లగొండ జిల్లా కేంద్రంలో సయ్యద్ లతీఫ్‌ల్లాషా ఖాద్రి ఉర్సులో మత సామరస్యం వెల్లివిరిసింది. రెండో రోజైన శుక్రవారం సందడి నెలకొంది. ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో హిందూ, ముస్లింలు తరలివచ్చారు. గుట్టపైకి వెళ్లి దర్గాను సందర్శించుకున్నారు. మరోవైపు గుట్ట కింద పరిసరాలు దుకాణాల్లో కొనుగోళ్లతో కిక్కిరిసిపోయాయి. సర్కస్‌లో పట్టణవాసులు ఆనందంగా గడిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు సందడి చేశారు.

– నల్లగొండకల్చరల్

నేడు ఖవ్వాలి..

సయ్యద్ లతీఫ్‌షా ఖాద్రి ఉర్సులో భాగంగా శనివారం రాత్రి ఖవ్వాలి నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటల నుంచి ఈ ప్రత్యేక కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మత సామరస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లింలు తరలివస్తారు.







జీవచ్ఛవంలా..

- వెన్నెముక విరగడంతో 8ఏళ్లుగా మంచానికే పరిమితం
- కుటుంబాన్ని పోషించలేని దుర్భర స్థితి
- ఆర్థికస్థోమత లేక అవస్థలు
- కూలి పనులతో కుటుంబాన్ని సాకుతున్న ఇల్లాలు
- దాతలు ఆదుకోవాలని దంపతుల వేడుకోలు

రమావత్ నాగునాయక్‌ది నిరుపేద కుటుంబం. అయినా కూలి పనులు చేసుకుంటూ భార్య, ముగ్గురు పిల్లలను సాకుతూ ఆనందంగా జీవనం గడుపుతున్నారు. ఇలాంటి తరుణంలో అనుకోని ప్రమాదంలో నాగునాయక్ తీవ్రగాయాలపాలయ్యాడు. వెన్నెముఖ విరిగింది. నడుము చచ్చుబడింది. దవాఖానలకు తిరిగారు. అయినా నయం కాలేదు. కార్పొరేట్ వైద్యం పొందలేక అసహాయతలో ఉండిపోయారు. ముదిరి పాకాన పడి నేడు మంచానికే పరిమితమై జీవచ్ఛవంలా మిగిలాడు.

– తిరుమలగిరి(సాగర్)


మంచానికే పరిమితమైన నాగునాయక్‌కు అన్నం తినిపిస్తున్న భార్య సునిత


నాగునాయక్, ఇద్దరు కూతుళ్లు

తిరుమలగిరి (సాగర్) మండలంలోని ఎర్రచెర్వు తండాకు చెందిన 35 సంవత్సరాల వయసు గల రమావత్ నాగునాయక్ కూలి పనులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతడికి ఎల్లాపురం తండాకు చెందిన సరితతో 15ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక బాబు కలిగారు. పెద్ద కుమార్తె ప్రత్యూష ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. రెండో కుమార్తె సింధుప్రియ అనారోగ్యంతో బాధపడుతోంది. కుమారుడు మూడో తరగతి చదువుతన్నాడు. రోజూ కూలిపనులతో వచ్చే దాంతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇంటిల్లిపాదీ ఆనందంగా గడుపుతున్నారు. ఎనిమిది సంవత్సరాల క్రితం ఒకరోజు నాగునాయక్ నాగార్జునసాగర్‌లోని భవన నిర్మాణ పనుల కోసం గ్రామస్తులతో కలిసి కూలిపనులకు వెళ్లాడు. అక్కడే మూడో అంతస్థులో నుంచి స్లాబు (పరంజాలు) కూలడంతో పైనుంచి నేలపై పడ్డాడు. ఈ ప్రమాదంలో నాగునాయక్ నడుము వెన్నెముక, పక్కటెముకలు విరిగాయి. వైద్యం కోసం హైదరబాద్ లోని ఓ దవాఖానకు తీసుకెళ్లి వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం చేయించుకోలేక అలాగే ఉండిపోయారు. అప్పటి నుంచి జబ్బు ముదిరి మంచానికే పరిమితమయ్యాడు.

మంచానికే పరిమితం

నిరుపేద కుటుంబం కావడంతో, ఆ రోజుల్లో మెరుగైన వైద్యం చేయించుకునే స్థోమతలేక నాగునాయక్‌కు నామమాత్రపు చికిత్సతో సరిపెట్టుకున్నారు. కొద్ది కాలానికి కాళ్లు, చేతులు పనిచేయకుండా పోయాయి. దీంతో నాగు మంచానికే పరిమిత కావాల్సి వచ్చింది. ఈ దశలో నాగునాయక్ భార్య సునిత కూలి పనులు చేసి వచ్చిన దాంతో కుటుంబాన్ని పోషిస్తోంది. నాగుకు ప్రతినెలా మందులను కొనుగోలు చేసి, పిల్లల చదువులకు ఫీజులు చెల్లించలేక ధీనస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటు భర్తకు సేవలు చేస్తూ, పిల్లలను సాకుతూ కన్నీటితో సునీత కాలం వెళ్లదీస్తోంది.

కూతురుకు గుండెజబ్బు

నాగునాయక్ మంచాన పడి అసహాయస్థితిలో ఉండగా, నాగు రెండోకూతురు సింధుప్రియా అనారోగ్యానికి గురికావడంతో 2014లో గుండె ఆపరేషన్ చేయించారు. వైద్యం ఖర్చుల కోసం ఇప్పటికి రూ.10లక్షల వరకు ఖర్చు చేశారు. ఉన్న ఎకరం పొలం అమ్మి ఇప్పటి వరకు తండ్రి, కూతుళ్లకు వైద్యం చేయించారు. ఇక స్థోమత లేదు. ప్రస్తుతం వైద్యం చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాతలు స్పందించి తమకు సహాయం చేస్తే మెరుగైన వైద్యం చేయిస్తానని ఆ దంపతులు ధీనంగా వేడుకుంటున్నారు.

ఏడ్వని రోజంటూ లేదు



మాది నిరుపేద కుటుంబం, నా భర్తకు మంచానికే పరిమితమైండు. నాబిడ్డ సింధుప్రియకు గుండె ఆపరేషన్ అయింది. వారిద్దరి వైద్యం కోసం ఉన్న ఎకరం అమ్మాము. చేసిన అప్పులు తీరేదారిలేదు. నిత్యం కూలిపనులతో ఇంటిని పోషించుకుంటున్నా. మెరుగైన వైద్యం చేయించాలన్నా, కుటుంబం గడవాలన్నా మనసున్న మారాజులు ఆదుకోవాలని చేతులెత్తి వేడుకుంటున్నా. ప్రభుత్వం కూడా మాకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలి.

– సునిత, నాగునాయక్ భార్య

దాతలు సంప్రదించాల్సిన నెంబర్లు


సెల్ నెంబర్ : 9985966925
ఎస్‌బీఐ ఖాతా నెంబర్ : 37039072332
ఐఎఫ్‌సీ కోడ్ నెంబర్ : SBHY0020172

వృథా కానీయకు.. ఈ జీవితం



- ఒత్తిడితో పెరుగుతున్న ఆత్మహత్యలు
- బాధితులకు వెన్నుదన్నుగా నిలవాలి
- అదే విషాద ఘటనలకు అడ్డుకట్ట

మేళ్లచెర్వు : ఒకటే జననం.. ఒకటే మరణం.. గెలుపు పొందె వరకు అలుపు లేదు మనకు.. అన్నారో సినీ కవి. ప్రతి ఓటమినీ విజయానికి నిచ్చెనగా మలుచుకుంటేనే జీవితం సాకారమవుతుంది. ఇంటాబయట కలిగే ఒత్తిళ్లతో తీవ్ర ఆవేశాలకులోనై విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటే అంతకు మించిన పిచ్చిపని మరోటి ఉండదు. బాధాకరమైన విషయం ఏమిటంటే తెలిసీ తెలియని వయసులో విద్యార్థులు కృత్రిమ ఒత్తిళ్లతో కన్నుమూస్తుంటే, పెద్ద వయస్కులు ఆర్థిక ఇబ్బందులతో చనిపోతున్నారు. యువతీ యువకులు ప్రేమ ఆకర్షణలో క్షణికావేశానికిలోనై విలువైన ప్రాణాలను తీసుకుంటూ తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. చనిపోతుంది ఎవరైనా ప్రాణం ఎంతో విలువైంది. విద్యార్థుల చదువుల సమయంలో తల్లిదండ్రులు, రైతుల సాగులో ప్రభుత్వం, యువతీ యువకులు ప్రేమ వ్యవహారాల్లో పెద్దలు.. పెద్దన్నల పాత్ర పోషిస్తే విషాదర ఘటనలు తొంగిచూడకుండా చేయొచ్చు.



ఇవీ కారణాలు..

- ప్రతికూల ఉద్యోగాలైన అభద్రత, ఒత్తిడి, భయం, అశాంతి, నిరాశ, నిస్పృహ వంటి మానసిక కారణాలు.
- ఓటమి, అవమానం, సున్నితమైన, తీక్షణమైన మనోభావాలకు భంగం వాటిల్లడం.
- ఉద్రేకపూరకమైన మనస్థత్వం.
- మానసిక వ్యాధులు, భ్రమలు

ఇవీ నష్టాలు..

- ఆత్మహత్యలతో ఎంతో విలువైన జీవితం అర్ధంతరంగా ముగిసిపోతుంది.
- కుటుంబాన్ని పోషించే వ్యక్తులు ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబం దిక్కుతోచనిదిగా మారుతుంది.
- చదువుకున్న యువతీ యువకులు బలవన్మరణానికి పాల్పడితే వారి తల్లిదండ్రులకు తీరని వేదన మిగుల్చుతుంది.
- దేశం విలువైన మానవ వనరులను కోల్పోతుంది.

ఇలా చేస్తే మేలు..

- ప్రభుత్వ పరంగా పలు రూపాల్లో చర్యలను తీసుకోవడం ద్వారా ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయొచ్చు.
- రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు వారికి అన్ని రకాలుగా సహకారం అందించాలి. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేలా చూడటం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పరిహారం అందించడం తదితరాలతో నష్టనివారణ చేయొచ్చు.
- యువత ప్రేమ అనే ఆకర్షణలో పడి ఆ మోజులో సమస్యల్లో చిక్కుకుంటున్నారు. ప్రేమ విఫలం కావడం, పెద్దలు అంగీకరించకపోవడం లాంటి కారణాలతో యువతీ యువకులు విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. కౌన్సెలింగ్ ద్వారా ఈ సమస్యలను రూపుమాపొచ్చు.
- కార్పొరేట్ విద్య, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్కుల ఒత్తిడి కారణంగా విద్యార్థులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రశాంతంగా ఉంటూ సానుకూల ధోరణితో ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చు. అలాంటి ఒత్తిడులను తగ్గించడం ద్వారా పిల్లలకు తల్లిదండ్రులు మేలు చేసిన వారవుతారు.

మీకు తెలుసా?

- ఏటా ప్రపంచవ్యాప్తంగా 16లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.
- జాతీయ నేర విభాగం గణాంకాల ప్రకారం మన దేశంలో ఏటా 1.35 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.
- దేశంలో ప్రతి గంటకు సరాసరి ఆత్మహత్యలు 15. యేటా పురుషులు 242 మంది, మహిళలు 120 మంది చనిపోతున్నారు.
- 15–20 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న వారే యేటా 48వేలమంది ఈ అఘాయిత్యాలతో చనిపోతున్నారు.
- దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల్లో యేటా 5–7శాతం కళాశాలల పరిధిలోనివే.

కొన్ని జాగ్రత్తలతో ఆత్మహత్యల నివారణ



అనుమానితులను ఒంటరిగా ఉంచొద్దు. ప్రతిక్షణం వారిని గమనిస్తూ ఉండాలి. ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రమాదకర వస్తువులకు దగ్గరగా ఉండకుండా చూసుకోవాలి. ఆరోగ్య సంబంధ, మానసిక సమస్యలతో బాధపడుతున్న వారి విషయంలో వైద్యుల, మానసిక నిపుణుల సలహాలు తీసుకోవాలి. కుటుంబ వాతావరణం ఆనందంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలి. పాఠశాలల్లో, కళాశాలల్లో స్కూల్ కౌన్సిలర్లను నియమించడం ద్వారా విద్యార్థులను మంచి ఆలోచనలతో ముందుకెళ్లేలా చేయొచ్చు.

– చారుగుండ్ల రాజశేఖర్, మానసిక విశ్లేషకులు, దొండపాడు, మేళ్లచెర్వు మండలం

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Continue From Jan 5th

53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high
(R): Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

56) Find the correct match

Column I	Column II
a) Phenotype	i) G. Shull
b) Heterosis	ii) Johansson
c) Heterozygous	iii) Correns
d) Incomplete dominance	iv) Bateson

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When F_1 progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

59) According to Mendelism, which character is showing dominance ?
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

60) Hemophilia is more commonly seen in human males than in human females because
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?
1) Three 2) One 3) Four 4) Two

62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?

Combination	1	2	3	4
Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1

విద్యా సదస్సును జయప్రదం చేయాలి

- ట్రస్మా జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్ రెడ్డి

కొండమల్లేపల్లి : నల్లగొండలోని ఏచూరి గార్డెన్‌లో ఈనెల 7న ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యా సదస్సును విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయి సిద్ధార్థ పాఠశాలలో సదస్సు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రైవేటు విద్యా సంస్థల బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి ట్రస్మా ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, కట్టా వెంకట్ రెడ్డి, మారం ఆనంద్ రెడ్డి, జార్జిరెడ్డి, శ్రీనివాస్ రావు, ఉస్మాన్ తదితరులున్నారు.

విలువలతో కూడిన విద్యనందించాలి

- హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి
- చల్మారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి జయంతి వేడుకలు

హాలియా, నమస్తే తెలంగాణ : విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చల్మారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన సాధ్యమన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, వారు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుముల వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డీనేటర్ రావుల చినభిక్షం, టీఆర్‌ఎస్ నాయకులు చేగొండి కృష్ణ, యువజన విభాగం మండలాధ్యక్షుడు సురభి రాంబాబు, టీఆర్‌ఎస్వీ నాయకులు దుబ్బ శివాజీ, గురజాల సైదులు, ఉపాధ్యాయులు చీదళ్ల శ్రీనివాసులు, మందా సైదులురావుగౌతమ్, అరవింద్‌కుమార్, సత్తయ్య, రామకృష్ణ, లిల్లిథెరిస్సా, శివ, చంద్రకళ తదితరులున్నారు.



సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 8మందికి జైలు

- ఆరుగురికి జరిమాన

నిడమనూరు/ మిర్యాలగూడ రూరల్ : నిడమనూరు, నాగార్జునసాగర్, మిర్యాలగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో డిసెంబర్ 31రాత్రి మద్యం సేవించి వాహనం నడిపిన ఎనిమిది మందికి నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాధాకృష్ణమూర్తి, మిర్యాలగూడ మొదటి అదనపు న్యాయమూర్తి శోభారాణి జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కోర్టు నాజిర్లు తెలిపిన వివరాల ప్రకారం...డిసెంబర్ 31 రాత్రి నిడమనూరు, సాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధి, మిర్యాలగూడ నియోజకవర్గంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో బ్రీత్ ఎనలైజర్‌తో నిర్వహించిన తనిఖీల్లో 14మంది మద్యం సేవించి పట్టుబడ్డారు. నిడమనూరుకు చెందిన బొజ్జ శివ, త్రిపురారం మండలం గుంటిపల్లి అన్నారానికి చెందిన వెలిజాల రాము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడుకు చెందిన మేషరి రామకృష్ణ, మిర్యాలగూడ మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన బొబ్బిలి చంటి, బాపూజీనగర్ వాసి మునుకుంట్ల సత్యనారాయణరెడ్డి, వెంకటాద్రిపాలెం వాసి నానపురం మహేష్ పట్టుబడిన వారిలో ఉన్నారు. వీరిపై కేసులు నమోదు చేసిన నిడమనూరు, విజయపురి ఎస్‌ఐలు భీమనమోని యాదయ్య, వై.గౌరీనాయుడు, మిర్యాలగూడ పోలీసులు నిందితులను శుక్రవారం కోర్టులో హాజరుపర్చారు. కేసును విచారించిన జడ్జి నిందితులు శివ, రాముకు 3రోజులు, రామకృష్ణకు 7రోజులు, బొబ్బిలి చంటికి మూడు రోజులు, సత్యనారాయణరెడ్డి, మహేష్‌లకు రెండ్రోజులు జైలు శిక్ష విధించారు. మిగిలిన వారికి జరిమానతో సరిపుచ్చారు.

చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి ఏడాది జైలు

మిర్యాలగూడ రూరల్ : చెక్‌బౌన్స్ కేసులో పట్టణంలోని పెద్దబజార్‌కు చెందిన ఆర్. నవీన్‌కు ఏడాది జైలు శిక్ష, నష్టపరిహారం చెల్లించాలని మిర్యాలగూడ కోర్టు స్పెషల్ మెజిస్ట్రేట్ పి. లక్ష్మీనారాయణ శుక్రవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి... దామరచర్లకు చెందిన ఏచూరి హనుమంతరావు వద్ద 2011లో మిర్యాలగూడకు చెందిన నవీన్ రూ. 1.40 లక్ష అప్పుగా తీసుకున్నాడు. అప్పు తీర్చే క్రమంలో 2014లో నవీన్ రూ.1.70లక్షల చెక్‌ను హనుమంతరావుకు ఇచ్చాడు. బ్యాంకులో చెక్ జమ చేయగా ఖాతాలో డబ్బులు లేని కారణంగా చెక్ రిటర్న్ వచ్చింది. దీంతో బాధితుడు కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం నవీన్‌కు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మిర్యాలగూడ రూరల్ : వరిసాగు చేస్తూ ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 3న మిర్యాలగూడ మండలం జప్తీవీరప్పగూడెం గ్రామ పంచాయితీ పరిధి జెటావత్ తండాకు చెందిన జెటావత్ వాచ్యా (45) తన పొలంలో పనులు చేస్తున్న క్రమంలో జారీ వరంపై పడ్డాడు. దీంతో మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డాడు.

ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలి : డీపీఓ

చందంపేట : గ్రామాల్లో ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని డీపీఓ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో రికార్డులను ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకునేలా సిబ్బంది ప్రజల్లో అవగాహణ కల్పించాలన్నారు. ఇటీవల తిమ్మాపురం గ్రామంలో అనర్హులకు పింఛన్ అందిస్తున్నారని గ్రామస్తులు ఇటీవల ఆయనకు ఫిర్యాదు చేయడంతో గ్రామానికి చెందిన పింఛన్ లబ్ధిదారుల జాబితాను ఆయన పరిశీలించారు. అర్హులైన వారికే ఆసరా పింఛన్ పంపిణీ చేయాలని అధికారులకు ఆయన సూచించారు. పింఛన్‌ల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చవరించారు. ఆయన వెంట ఎంపీడీఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు నాగార్జున, మూర్తి, మల్లికార్జున్ రెడ్డి తదితరులున్నారు.



మంత్రి జోగు రామన్నకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

మంత్రి జోగు రామన్నను కలిసిన నర్సింహయ్య

నాగార్జునసాగర్ : టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య శుక్రవారం హైదరాబాద్‌లో అటవీశాఖ మంత్రి జోగురామన్నను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయన పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సాగర్ పైలాన్‌కాలనీ నాయకులు, టీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సల్లోజు శేఖరాచారి, రమేష్‌జీ, మన్సూర్, వీరయ్యలున్నారు.

'ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైంది'



కర్మేల్‌శారోన్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దామరచర్ల : అన్ని వృత్తుల్లోకెళ్లా ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదమైనదని కొండ్రపోల్ జిల్లా పరిషత్ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు పంటమళ్ల కర్మేల్‌శారోన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండ్రపోల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన ఉద్యోగ విరమణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 33ఏళ్లపాటు ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయ వృత్తి సంతృప్తినిచ్చిందని అన్నారు. భావితరాలకు బంగారు పౌరులను అందించే అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని అన్నారు. ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భీమ్లానాయక్, నాయకులు సుధాకర్‌రెడ్డి, కోటయ్య, భోజ్యానాయక్, రిటైర్ ఉపాధ్యాయులు అప్పయ్య, మోయిన్‌పాషా తదితరులున్నారు.

అయ్యప్ప మాలాధారుల ఇరుముడి ధారణ

మాల్ : చింతపల్లి మండల పరిధిలోని మాల్ గొడుకొండ్లకు చెందిన అయ్యప్ప మాలాధారులు 41రోజులపాటు అయ్యప్ప దీక్ష చేసి శుక్రవారం శబరియాత్రకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా గొడుకొండ్ల రిజర్వాయర్ సమీపంలోని శ్రీమణికంఠ అయ్యప్పస్వామి ఆలయంలో మాలధారులు గురుస్వాములు మట్ట యాదయ్య, మల్లోజు జగతయ్య, సత్యం ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, పడిపూజ నిర్వహించి ఇరుముడి కట్టుకుని శబరియాత్రకు తరలివెళ్లారు. కార్యక్రమంలో యాదయ్య, మహేందర్, లక్ష్మణ్, ఆంజనేయులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులున్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం: ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికం గా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం కానీ, ఉద్యోగంలో మార్పు కానీ ఉం టుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు. దైవ దర్శనం చేసుకోవటం కానీ, ఆధ్యాత్మిక క్షేత్రాల్ని సందర్శించటం కానీ చేస్తారు.

వృషభం : పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి. ప్రశాంత చిత్తంతో ఉంటేనే అన్ని పనులు చేయగలుగుతారు.

మిథునం : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా ట్రాన్స్ఫర్ కొరకు ఎదురుచూస్తున్నవారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

కర్కాటకం : మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయటానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. దూర ప్రయాణాల విషయంలో అనుకూలంగా ఉంటుంది. పెట్టుబడులకు అనుకూల దినం కాదు.

సింహం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయిలువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవటానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

కన్య : బద్ధకానికి, అసూయకు చోటివ్వకండి. మీ ప్రవర్తన కారణం గా సమస్యలు వచ్చే అవకాశముంటుంది. మీరు తీసుకునే నిర్ణయాల విషయంలో కూడా జాగ్రత్త అవసరం. ఏమరుపాటుగా తీసుకునే నిర్ణయాల కారణంగా భవిష్యత్తులో ఇబ్బంది పడే అవకాశముంటుంది. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి.

తుల : మీరు ఈ రోజు ఆనందంగా గడుపుతారు. అనుకున్న పనులు నెరవేర్చుకోగలుగుతారు. అవకాశాలు అందివస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది, మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. వినోద కార్యక్రమాల్లో మునిగితేలుతారు.

వృశ్చికం : మీరు ఏదైనా కొత్త పని ప్రారంభించాలనుకుంటే దానికి ఈ రోజు చాలా అనుకూలమైనది. మీరు ప్రారంభం చేసే పనుల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ప్రగతి సాధిస్తారు. ఆటంకాలు తొలగి పోతాయి. చెప్పుడు మాటలను పట్టించుకోకండి.

ధనుస్సు : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. కొత్త వ్యక్తుల కారాణంగా లేదా నూతన లావాదేవీల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. మీ శత్రువులమీద ఒక కన్నేసి ఉం చండి వారి కారణంగా ఆర్థికంగా నష్టపోయే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనువైన రోజు కాదు.

మకరం : ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. మూత్ర సంబంధ సమస్యలు కాని, చర్మ సంబంధ ఆరోగ్య సమస్యలతో కానీ బాధ పడే అవకాశముంది. ఆర్థికంగా ఖర్చులు పెరుగుతాయి. ఇతరులతో మాట్లాడేప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. ఎక్కువ ఆవేశానికి కాని, అసహనానికి కాని లోనవకండి. పనులు వాయిదా పడినా, పట్టుదల వీడకుండా ప్రయత్నం చేయటం మంచిది.

కుంభం : మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. కుటుంబంలో సమస్యలు తగ్గుతాయి. కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతారు. ఆనందంగా ఉంటారు. కొత్త పనులు చేపట్టడానికి అనుకూల సమయం. పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

మీనం : ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం ఉంటుంది. చిరకాల మిత్రులు కలుస్తారు. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ప్లాట్ అమ్మి మోసం చేసిన వ్యక్తికి జైలు

నల్లగొండక్రైం : తన తండ్రి పేరు మీదున్న ప్లాట్ తనదే అని చెప్పి అమ్మి మోసం చేసిన వ్యక్తికి 3 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ నల్లగొండ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ రోజారాణి శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. నల్లగొండకు చెందిన కర్నాటి హరిప్రసాద్ విద్యుత్‌నగర్‌లో 1511 సర్వే నెంబర్‌లో ప్లాట్ నెంబర్ 11 గల భూమి తన తండ్రి వీరయ్య పేరున ఉండగా ఆ ప్లాట్ తనదే అని చెప్పి తుమ్మల రామకిషన్‌రావుకు అమ్మాడు. ఆ తర్వాత ప్లాట్‌పై తనకెలాంటి హక్కులేదని తెలిపి రామకిషన్‌రావు మోసం చేశాడు. దీంతో బాధితుడు రామకిషన్‌రావు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు దీనిపై విచారించి నేరం రుజువుకావడంతో హరిప్రసాద్‌ను కోర్టుకు రిమాండ్ చేశారు. కోర్టులో విచారణ చేపట్టగా హరిప్రసాద్ మోసంచేసినట్లు నేరం రుజువు కావడంతో హరిప్రసాద్‌కు 3 సంవత్సరాల జైలుశిక్ష, రూ.5వేల జరిమానా విధించారు.

రేషన్ డీలర్లందరికీ ఈపాస్ యంత్రాలు

- త్వరలోనే వేయింగ్ మిషన్లతో అనుసంధానం
- రోల్, ప్రింటర్లను అందజేస్తాం
- డీఎస్‌ఓ ఉదయ్‌కుమార్

నీలగిరి : ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు డీలర్లందరికీ ఈపాస్ యంత్రాలు అందజేస్తున్నట్లు డీఎస్‌ఓ ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రాంనగర్‌లోని టీటీడీసీలో రేషన్ డీలర్లకు ఈ పాస్ యంత్రాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసరాల పంపిణీ పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క డీలర్‌కు ఈ పాస్ యంత్రం మంజూరు చేసి వాటిని వినియోగించుకునేందుకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఖచ్చితంగా లబ్ధిదారుడికి నిత్యావసరాలు అందుతాయన్నారు. గతంలో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకుని వాటిని నివారించేందుకు ఈ యంత్రాలను వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈపాస్ యంత్రాలతో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం ఉండదన్నారు. రేషన్ డీలర్లకు త్వరలో వేయింగ్ మిషన్లు అందజేయడం జరుగుతుందని, దీనికి ఈ పాస్ యంత్రాలకు అనుసంధానం చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్ సౌకర్యం కోసం ఎక్కడ నెట్ వర్కు వీలుంటే అదే నెట్ వర్కును బూస్టర్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. వీటితో పాటు రోల్, ప్రింటర్లను ప్రభుత్వ ఖర్చులతోనే అందజేస్తామని వివరించారు. అంతకు ముందు ఈ పాస్ వినియోగంపై హైదరాబాద్ నుంచి వచ్చిన బృందం సభ్యుడు, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్‌రావు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డీఎం భాస్కర్, తహసీల్దార్‌లు పందిరి వెంకటేశ్వరమూర్తి, సీహెచ్ కృష్ణయ్య, ఏఎస్‌ఓ అజీజ్, ప్రభుదాస్, సయ్యద్, సంఘమిత్ర అధికారులు సత్యనారాయణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎస్‌ఓ ఉదయ్‌కుమార్


హాజరైన రేషన్ డీలర్లు

బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుదర్శన్

నీలగిరి : ఉద్యోగ సంఘం నాయకులు ఉద్యోగుల సమస్యలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం (హెచ్1 టీఆర్‌ఎస్‌కేవీ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుదర్శన్ అన్నారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాఖలో పని చేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించడంలో ముందుండి పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంటల సోమయ్య, రీజియన్ కార్యదర్శి కొంపల్లి మత్స్యగిరి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక... తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడిగా కొంపల్లి మత్స్యగిరి, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంచిరాజు శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చెరుకు శంకర్, కోఆర్డినేటర్‌గా జి.లూర్దుమేరి, కోశాధికారిగా జి.పద్మ, అసోసియేట్ సభ్యురాలిగా మేరి, ఉపాధ్యక్షులుగా సుజాత, రోజారమణి, కార్యదర్శులుగా వినోద్‌కుమార్, గంగాధర్, సభ్యులుగా ప్రవీణ్, రేణుక, శ్రీదేవి, ధనమ్మ, జ్యోతిరాణి, అద్దంకి జ్యోతి, నాగమణి, పద్మ మల్లేశం, వెంకటేశం, నర్సింహ ఎన్నికయ్యారు.


మాట్లాడుతున్న సుదర్శన్

పాశం శ్రీను అనుచరులమని

బెదిరింపులు

- రూ.2 కోట్లు ఇవ్వాలని ఓ 'రియల్' వ్యాపారికి ఫోన్
- చాకచక్యంతో ముఠాను పట్టుకున్న పోలీసులు


విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

మాడ్గులపల్లి : పాశం శ్రీను అనుచరులమని మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తికి ఫోన్ చేసి బెదిరించిన ఏడుగురిని పోలీసులు అరెస్టు చేసి మీడియా ఎదుట మాడ్గులపల్లి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ప్రవేశపెట్టారు. మిర్యాలగూడ డీఎస్పీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన తూనం రవి కొంత కాలంగా హైదరాబాద్‌లో నివాసం ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. నెల రోజుల క్రితం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి తాము పాశం శ్రీను అనుచరులమని రూ.2కోట్లు ఇవ్వాలని బెదిరించారు. ఇవ్వక పోతే నిన్ను, నీకుటుంబాన్ని ప్రాణాలతో ఉండనీయమని బెదిరించారు. దీంతో బాధితుడు రవి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కాల్ డేటా ఆధారంగా మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన కట్ట ప్రమోద, ఇదే గ్రామానికి చెందిన సుద్దిరెడ్డి కోటిరెడ్డి, తిప్పర్తి మండలం సోమవారిగూడెంనకు చెందిన నకిరేకంటి రాజు, చింత సుధాకర్, మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామానికి చెందిన పందిరి నాగయ్య, పందిరి సైదులు, నకిరేకల్ మండలం చందుపట్లగ్రామానికి చెందిన జిల్లా వెంకన్నను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఈవిచారణలో ఫిర్యాదు దారుడు గత కొంత కాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో బాగా డబ్బులు సంపాదించాడని తెలుసుకొని ఎలాగైనా అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలని పాశం శ్రీను అనుచరులమని బెదిరింపులకు పాల్పడ్డారని డీఎస్పీ తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి కేసును చేధించిన మిర్యాలగూడ రూరల్ సీఐ రవీందర్, హాలియా సీఐ ధనుంజయగౌడ్, మాడ్గులపల్లి ఎస్‌ఐ సురేష్‌గౌడ్, ఐడీ పార్టీ సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ రమణారెడ్డి, పీసీ రబ్బానీని డీఎస్పీ అభినందించారు.

శిశువుల ప్రాణ రక్షణకు యంత్రాంగం కృషి

- రోగ నిరోధక శక్తి లేకే చిన్నారుల మృతి
- మృతిపై రాద్ధాంతం తగదు
- మహిళాశిశు సంక్షేమ శాఖ రీజనల్ ఆర్గనైజర్ మాలే శరణ్యారెడ్డి

నీలగిరి : వైద్యం అందించినప్పటికి శిశు గృహలో చేరిన చిన్నారులకు రోగ నిరోధక శక్తి లేకే మృతిచెందుతున్నారని మహిళాశిశు సంక్షేమ శాఖ రీజనల్ ఆర్గనైజర్ మాలే శరణ్యారెడ్డి అన్నారు. శుక్రవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శిశువు జన్మించిన తర్వాత ముర్రు పాలు పట్టించకపోవడం, తల్లిదండ్రుల ఆరోగ్యం తెలియక అనేక రకాల కారణాలతో మృతి చెందుతున్నారన్నారు. కానీ పౌష్టికాహారం అందించడంలో విఫలమై మృతి చెందారనడం సరికాదన్నారు. శిశువులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. శిశువుల రక్షణ కోసం జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, పీడీ పుష్పలత అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం అందించినప్పటికి కూడా శిశువులు మరణిస్తున్నారన్నారు. వైద్యానికి చిన్నారుల్లో అవయవాలు సహకరించడం లేదన్నారు. అస్వస్థతకు గురైన శిశువులను నీలోఫర్, రెయిన్‌బో దవాఖానకు తీసుకెళ్లి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ శిశు గృహపై దృష్టి కేంద్రీకరించి పని చేస్తున్నారన్నారు. శిశుగృహాలో అనేక రకాల మార్పులు చేపట్టడం జరిగిందని, ప్రతి రోజు డాక్టర్లు, నర్సులు, ఆయాలతో పాటు పీడీ రాత్రి బస చేస్తున్నారని తెలిపారు. కావాలని కొంత మంది శిశువుల మరణంపై రాద్ధాంతం చేస్తున్నారని ఇది తగదని హితవు పలికారు. మన ఇంటి లక్ష్మి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం వల్లే చిన్నారులు శిశు గృహకు అధిక సంఖ్యలో వచ్చారన్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లలను వద్దనుకుని శిశు గృహాలో వదిలి వెళుతున్నారన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ సిబ్బంది యాదగిరి, స్వచ్ఛంద సంస్థ సభ్యురాలు పిచ్చమ్మ ఉన్నారు.


మాట్లాడుతున్న మాలే శరణ్యారెడ్డి

సబ్సిడీ గొర్రెల క్రయ, విక్రయాలపై నిఘా

- పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ సీహెచ్ రమేష్

దేవరకొండ, నమస్తేతెలంగాణ: ప్రభుత్వం పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెల క్రయ, విక్రయాలపై పటిష్ట నిఘా పెట్టినట్లు పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ సీహెచ్ రమేష్ తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం అటవీశాఖ, పోలీస్ శాఖలతో ఆర్డీఓ గుగులోతు లింగ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా కొందరు ఈ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చందంపేట మండలంలోని పొగిళ్ల రేవు నుంచి కృష్ణానది మీదుగా మర బోట్లలో జిల్లాకు చెందిన గొర్రెలను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని, ఈ నేపథ్యంలో సర్కిల్‌తండా వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి పటిష్ట నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ, అటవీశాఖ, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖల సిబ్బంది చెక్ పోస్ట్ వద్ద నిరంతరం నిఘా ఉంచుతారన్నారు. పశువుల సంతల్లోనూ సబ్సిడీ గొర్రెల క్రయ, విక్రయాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గొర్రెల క్రయ, విక్రయాలకు పాల్పడిన ఘటనల్లో ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 40కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. ఆర్డీఓ లింగ్యానాయక్ మాట్లాడుతూ గొర్రెలను కొనుగోలు చేసినా, అమ్మినా నేరమేనని, ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఇద్దరిపైనా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో ఫారెస్టు రేంజర్ సర్వేశ్వర్, సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్‌ఐ సతీష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ రమేష్

బాస్కెట్‌బాల్‌లో 'సెయింట్ జోసఫ్' ప్రథమ స్థానం

నాగార్జునసాగర్ : యూత్ రూరల్ ఫెడరేషన్ స్పోర్ట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేపాల్‌లో నిర్వహించే అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ పోటీల్లో నాగార్జునసాగర్ హిల్‌కాలనీ సెయింట్ జోసఫ్ విద్యార్థులు ప్రథమస్థానం సాధించారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులను పాఠశాల వ్యవహారకర్త సిస్టర్ జోస్మిన్, హెడ్‌మాస్టర్ లలిత అభినందించి మాట్లాడారు. 2017 డిసెంబర్ 29,30, 31తేదీల్లో నేపాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ పోటీల్లో దేశం తరుపున పాఠశాల విద్యార్థులు నాగూర్‌బాషా, షరీఫ్, జానీపాషా, సోమెల్, సంయ్యుత్, వర్షిత్, రమేష్, అల్తాఫ్, ప్రకాష్ పాల్గొన్నారన్నారు. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌పై విజయం సాధించారని తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ అనురాధ, కిరణ్, సిస్టర్ క్లారా, పాఠశాల అధ్యాపక బృందం ఉన్నారు.


విద్యార్థులతో సిస్టర్ జోస్మి, హెచ్‌ఎం లలిత

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
ASIAN రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...
ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక- కాప్రా
TIVOLI టివోళి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN M CUBE - అత్తాపూర్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
Cinetown సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

- లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న 15వేల మంది భక్తులు
- గుట్టపై సత్యనారాయణస్వామి వ్రతపూజల కోలాహలం

యాదాద్రి ఆలయంలో..

అమ్మవారికి ఊంజల్ సేవ


శ్రీవారికి నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట టౌన్ : యాదాద్రి ఆలయంలో శుక్రవారం లక్ష్మి అమ్మవారికి ఘనంగా ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు. అర్చక బృందం అమ్మవారిని దివ్య మనోహరంగా అలంకరించి బాలాలయ మండపంలో ఊంజలి సేవోత్సం నిర్వహిచారు. ఉదయం కవచ మూర్తులను ఆరాధించిన అర్చకులు అభిశేకం, అర్చనలతోపాటు అష్టోత్తర పూజలు నిర్వహించారు. గజ వాహనంపై కల్యాణ మూర్తులను ఊరేగించి నిత్య కల్యాణ పర్వాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్య దేవునికి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం సాయంత్రం కొండకు చేరుకున్న భక్తులు ఉదయాన్నే విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించి క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీవారి ప్రత్యేక పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం స్వామివారిని 15 వేల మంది దర్శించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్దనీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఉపాలయంలో అర్చకులు అభిశేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల భద్రత కోసం పోలీసులు పటిష్ట ఏర్పాట్లు చేశారు.


బాలాలయంలో భక్తుల రద్దీ

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గాదరి

అర్వపల్లి : తెలంగాణలో ప్రతి అంగుళం అభివృద్ధి చేయడమే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. అర్వపల్లి, నాగారం మండలాలకు చెందిన 100 మంది ఆడపడుచుల కుటుంబాలకు మంజూరైన సుమారు రూ.76 లక్షల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం నాడాయన పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే ప్రసంగించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పేదింటి ఆడపడుచును ఆదుకోవాలనే లక్ష్యంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా సీఎం కేసీఆర్ పెళ్లి చేసిన ప్రతి ఆడ బిడ్డ కుటుంబానికి రూ.75 వేలను అందజేసి అండగా నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కులమతాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. గత పాలకులు ఓట్ల కోసమే కొంతమందిని వాడుకుని ఓట్ల తర్వాత పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ పాశం విజయయాదవరెడ్డి, ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, తహసీల్దార్లు పులి సైదులు, చంద్రశేఖర్, ఎంపీడీఓ శిరీష, అర్వపల్లి ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డు రామలింగయ్య, రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ పి.ఎర్రనర్సయ్య, సర్పంచులు కుంట్ల సురేందర్‌రెడ్డి, జీడి వీరస్వామి, వల్లపు

గంగయ్య, మడ్డి పద్మ, మన్నె లక్ష్మీనర్సు, కన్నెబోయిన సావిత్రి, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

గుండెపోటుతో అటెండర్ మృతి

మర్రిగూడ : చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటు రావడంతో అటెండర్ మృతి చెందిన సంఘటన మండలంలోని ఖుదాభక్షిపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిగూడ జడ్పీహెచ్ఎస్‌లో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న బోయపల్లి వెంకటయ్య (59)గత వారం క్రితం ఆరోగ్యంతో హైదరాబాద్‌లోని ఎల్ బీనగర్ కామినేని దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న వెంకటయ్యకు గుండెపోటు రావడంతో గురువారం అర్ధరాత్రి మృతిచెందాడు. మృతికి సంతాపంగా శుక్రవారం జడ్పీహెచ్ఎస్‌కు సెలవు ప్రకటించారు. పాఠశాల సిబ్బంది వెంకటయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల హెచ్ఎం కె.భిక్షమయ్య అంత్యక్రియల కోసం రూ.20వేల ఆర్థిక సాయాన్ని వెంకటయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.

అభివృద్ధిని చూసే టీఆర్ఎస్‌లోకి వలసలు: ఎమ్మెల్యే

మునుగోడు : రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్ గూటికి చేరుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపురంలో కాంగ్రెస్ నాయకులతో పాటు ఆ గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు బోయ లక్ష్మణ్, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నా రు. వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే ప్రతిపక్షాలకు మనుగడ లేకనే కార్యకర్తలంతా టీఆర్ఎస్‌లో చేరి బంగారు తెలంగాణలో భాగస్వాములవుతున్నారన్నారు. ఈ ప్రాంతా న్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపుతున్నానని, ప్రజలందరికి అండగా ఉంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొడ్డు నర్సింహాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బండా పురుషోత్తంరెడ్డి, సర్పంచ్ ఆకుల వెంకన్న, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దాడి శ్రీనివాస్‌రెడ్డి, పూల వెంకన్న, దండు యాద య్య, మునుకుంట్ల మల్లయ్య, టీఆర్ఎస్ ఎంపీటీసీ అభ్యర్థి కదిరె లింగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు బోయ గాలయ్య పాల్గొన్నారు.

ట్రస్మా సదస్సును విజయవంతం చేయాలి

మర్రిగూడ : ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల7న ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో నల్లగొండ సదస్సును విజయవంతం చేయాలని ఆసంఘం నాయకులు శుక్రవారం మర్రిగూడలోనిగాయత్రీ, ఆదర్శ పాఠశాలలో ప్రచారం చేశారు. ఈ సభకు మంత్రి జగదీష్‌రెడ్డి హాజరవుతున్నందున ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు శిరంశెట్టి శ్రీధర్‌బాబు, ట్రస్మా చండూరు మండలాధ్యక్షుడు గౌటిపర్తి శేఖర్, సిబ్బంది యాసిన్, నర్సింహ, శివకుమార్, రవికుమార్, యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగోని వెంకన్న

నేడు గట్టుప్పల్‌కు మంత్రి జగదీష్‌రెడ్డి రాక

చండూరు : నేడు మండల పరిధిలోని గట్టుప్పల్ గ్రామంలో జరిగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరవుతున్నారని టీఅర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగోని వెంకన్న తెలిపారు. శుక్రవారం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ తోకల వెంకన్న, కోడి వెంకన్న, కళ్లెం సురేందర్‌రెడ్డి, తిరందాసు ఆంజనేయులు, గోపిడి వెంకట్‌రెడ్డి, గండూరి జనార్దన్, జూలూరి శ్రీనివాసులు, ఆంజనేయులు, నారపాక శంకరయ్య, కావలి ప్రసాద్ ఉన్నారు.

ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్

చండూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి రూ.3 కోట్లు మంజూరీకి కృషి చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి కళాశాల ప్రిన్సిపాల్ డా॥ రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆకళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నిధులు మంజూరు ఈ ప్రాంత విద్యార్థులకు శుభపరిణామమన్నారు. కళాశాల లో వసతులు లేక విద్యార్థులతో పాటు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు విన్నవించగా వెంటనే స్పందించారన్నారు. సమావేశంలో వైస్‌ప్రిన్సిపాల్ బి.వెంకటేశం, లెక్చరర్లు చైతన్యసుధ, ఆరిఫా, సైదులు, వెంకటయ్య, నాన్ టీచింగ్ సిబ్బంది సునీత, శైలజ, పూర్వ విద్యార్థులు రావిరాల అశోక్, దోటి చంద్రశేఖర్, అద్దంకి శ్రీను, కొలుగూరి నవీన్ పాల్గొన్నారు.

'మనం బహుజనం అభినందన యాత్ర'

నాంపల్లి : బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మనం బహుజన అభినందన యాత్రను చేపట్టారు. శుక్రవారం యాత్రలో భాగంగా మండలంలోని పసునూరు నుంచి ముష్టిపల్లి గ్రామానికి యాత్ర చేరిన సందర్భంగా బీఎస్పీ మండలాధ్యక్షుడు ఆకారపు పాండురంగప్రజాసింగం మాట్లాడారు. కార్యక్రమంలోగ్రామశాఖ అధ్యక్షుడు ఆదిరాల జంగయ్య, నాగేంద్రబాబు, గండు శ్రీధర్, నల్లగంటి శ్రీకాంత్, శ్రీను, కీర్తి కుమార్, రామస్వామి, శ్రీనివాస్, ఈదయ్య, యాదయ్య, భీ మయ్య, రామయ్య, మంజునాథ, బాలయ్య, కిష్టయ్య, విష్ణు, శేఖర్, సైదయ్య, నాగార్జున, రామకృష్ణ, పరమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం బంద్



ఖాళీ ప్లేట్లతో విద్యార్థులు

శాలిగౌరారం : మధ్యాహ్నం వంట చేసే ఏజన్సీలకు, సమభావన సంఘాల సభ్యులకు జరిగిన వాగ్వివాదంతో విద్యార్థులు పస్తులున్న ఘటన శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని బాలిశెట్టిగూడెంలో శుక్రవారం చోటు చేసుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలిశెట్టిగూడెం ప్రాథమిక పాఠశాలలో కృపాకర్ణ అనే ఏజన్సీ పేరుతో గత 8ఏళ్లుగా మధ్యాహ్నం వంట చేస్తున్నారు. ఈవిషయంపై అదే గ్రామానికి చెందిన మిగతా సమభావన సంఘాల మహిళలు గత కొన్ని రోజులుగా మేము వంట చేస్తామని వాగ్వివాదానికి దిగారు. మేమే వంట చేస్తామంటే మేమే చేస్తామని పట్టుబట్టారు. దీంతో ఎవరూ వంట చేయకపోవడంతో శుక్రవారం విద్యార్థులు పస్తులున్నారు. ఖాళీ ప్లేట్లతో నిరసన వ్యక్తం చేశారు. చేసేదేమీ లేక ఇంటికి వెళ్లి భోజనం చేసి తిరిగి విద్యార్థులు పాఠశాలకు వచ్చారు. ఈవిషయమై మండల విద్యాధికారి నాగయ్యను వివరణ అడగ్గా సమస్య తమ దృష్టికి వచ్చిందని, త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి



మాట్లాడుతున్న గ్రామ భారతీ అధ్యక్షుడు జగత్‌రెడ్డి

మర్రిగూడ : మండల కేంద్రంలోని గుమ్మకొండ కొండల్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సహస్ర వేదిక్ సేవా సమితి, మర్రిగూడ గ్రామ భారతి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ప్రాంగణంలోని వివేకానందుడి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామభారతీ అధ్యక్షుడు పాల్వాయి జగత్‌రెడ్డి, సహస్ర వేదిక్ సేవా సమితి అధ్యక్షుడు కలెట్ల అరుణ్, వైస్ ఎంపీపీ గ్యార నర్సమ్మ, గంగిడి మనోహర్‌రెడ్డి, గుమ్మకొండ రఘునంధన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్, బాలస్వామి పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన వేనేపల్లి




సంతాపం తెలుపుతున్న వెంకటేశ్వర్‌రావు

నాంపల్లి : మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త జినుకల దుర్గయ్య తండ్రి ఇద్దయ్య ప్రమాదవశాత్తు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు శుక్రవారం ఇద్దయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రగాఢ సంతాపం తెలిపారు. దుర్గయ్యను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ దండిగ నాగమణివెంకటయ్య, సత్యనారాయణ, సీహెచ్ గిరిబాబు, సుధాకర్, కిష్టయ్య, పాండు, నర్సింహ పాల్గొన్నారు.

'గెలుపుకోసం పని చేయాలి'

మునుగోడు : కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థి మునుకుంట్ల గోపాల్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలంతా కృషిచేయాలని కాంగ్రెస్ ఓబీసీ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్యయాదవ్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు దేశిడి యాదయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం ఇప్పర్తిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్, నాయకులు ఆవులశ్రీను, నర్సింహ,లింగస్వామి పాల్గొన్నారు



పనుల వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీఓ లింగ్యానాయక్

'మిషన్ భగీరథ' పనులు పరిశీలించిన ఆర్డీఓ

మర్రిగూడ : మండలంలోని అంతంపేట గ్రామంలో జరుగుతున్న మిషన్‌భగీరథ పనులను శుక్రవారం దేవరకొండ ఆర్డీఓ లింగ్యానాయక్ పరిశీలించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల ఇళ్ల మధ్య నుంచి పైపు లైన్ వేస్తుండగా కాలనీ వాసులు పనులను అడ్డుకున్నారు. దీంతో ఆర్డీఓ కాలనీ వాసులతో మాట్లాడారు. పైపులైన్ పనులకు సహకరించాలని కోరారు. ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని గుత్తేదారులను ఆదేశించారు. కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ రవికుమార్, తహసీల్దార్ దాసరి బీఆర్ అంబేద్కర్, ఎస్ఐలు కె.కొండల్‌రెడ్డి, నాగభూషణ్‌రావు ఉన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న సర్పంచ్ సురేందర్‌రెడ్డి

మర్రిగూడ : సీఎం సహాయనిధి పేదలకు వరమని రైతు సమన్వయ సమితీ మండల కన్వీనర్, ఖుదాభక్షిపల్లి గ్రామ సర్పంచ్ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన జటావత్ కళమ్మకు రూ.10వేలు, గజ్జి సత్తయ్యకు రూ.34.500 మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ కార్యదర్శి కృష్ణయ్య, ఉపసర్పంచ్ కారింగు యాదమ్మ, వార్డు సభ్యులు కొర్ర లక్ష్మణ్, జంగయ్య, నాయకులు లపంగి నర్సింహ, మైలారపు గిరీష్, బొడ్డుపల్లి సైదులు, మిద్దె నర్సింహ ఉన్నారు.

ప్రతి ఒక్కరూ సహకరించాలి : రవిగౌడ్



మాట్లాడుతున్న సర్పంచ్ రవిగౌడ్

శాలిగౌరారం : గ్రామాల్లో పారిశుధ్యాన్ని నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ బొమ్మగాని రవిగౌడ్ కోరారు. జీపీడీపీ అభివృద్ధి కమిటీ సభ్యులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని చిత్తలూరులో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంజి హరీష్‌కుమార్, ఎంపీటీసీ సుంకరి కరుణ, శిక్షకులు బుడిగె శ్రీనివాస్, శీలం వెంకన్న, పంచాయతీ కార్యదర్శి విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోవాలని ధర్నా

మునుగోడు : మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన రేషన్‌డీలర్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, సత్తయ్య, రాజు, యాదయ్య, శ్రీను పాల్గొన్నారు.

నకిరేకల్

ntnews.com ntnalgonda.com



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : పోలీసు కానిస్టేబుళ్ల నియామకానికి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో టీఆర్ఎస్వీ నాయకులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కొమ్మనబోయిన సైదులు మాట్లాడుతూ.. ఉద్యోగాల భర్తీకి సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ పేరుతో ప్రతిపక్షాలు కుటిల రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నియోజకవర్గ సంయుక్త కార్యదర్శులు జీడిపల్లి సతీష్‌రెడ్డి, దేవరకొండ నరేష్, నాయకులు కాడింగ్ రవి, పబ్బు శివ, మన్నెం రవి, వేముల సత్యనారాయణ, గాదబోయిన శంకర్, వనం అశోక్, యమడాల నరేష్, అశోక్, ముక్కాముల యాదగిరి, పులకరం శంకర్, సుంకరబోయిన అశోక్, దుర్గాప్రసాద్, ధర్మబోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాతృ భాషపై మక్కువ పెంచుకోవాలి : భానుశ్రీ

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : మాతృ భాషపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని తెలుగు ఉపాధ్యాయురాలు భానుశ్రీ అన్నారు. శుక్రవారం మండలంలోని చెర్వుఅన్నారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు భాషపై పట్టు సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రకృతి, మాతృప్రేమ, స్నేహం, వీర సైనికుల త్యాగాలపై కవితలు చదివి వినిపించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చొల్లేటి యోగేంద్రనాథ్, ఉపాధ్యాయులు మేకల శ్రీనివాస్‌రెడ్డి, వనం లక్ష్మీపతి, సైదయ్య, శ్రీకాంత్‌రెడ్డి, తాటిపాముల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వాగత సభను జయప్రదం చేయాలి

- దళిత శక్తి ప్రోగ్రామ్ జిల్లా కన్వీనర్ సైదులు

నకిరేకల్ : విశారధన్ మహారాజ్ మహా కాలినడక స్వాగత సభ ఈ నెల 8న పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు దళిత శక్తి ప్రోగ్రామ్ జిల్లా కన్వీనర్ సైదులు మహారాజ్, సర్కిల్ కన్వీనర్ వెంకట్ మహారాజ్ తెలిపారు. స్వాగత సభ పోస్టర్‌ను శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు ఆవిష్కరించి మాట్లాడారు. స్వాగత సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగుల కన్వీనర్లు సైదులు, శంకర్, యాదగిరి, రవి, రవికుమార్, సురేష్, శంకర్, శ్రీను, నాగరాజు, రవి, శంకర్, శ్రీకాంత్, సైదులు, శ్రీను, భరత్, భాస్కర్, యాదగిరి, నాగరాజు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

గుర్మిత్‌సింగ్ బాబా ఆశ్రమ భూమిలో మంటలు

చిట్యాల : మండల పరిధిలోని వెల్మినేడు గ్రామ శివారులోగల డేరా స్వచ్ఛ సౌదా అధినేత గుర్మిత్‌సింగ్ బాబా ఆశ్రమంలో భూమిలో శుక్రవారం గడ్డికి, చెట్లకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. గుర్తు తెలియని వ్యక్తి నిప్పు వేయడంతో మంటలు అంటుకొని వ్యాపించాయని స్థానికులు తెలిపారు. మంటలు తీవ్రమవుతున్న తరుణంలో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయడంతో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటను అదుపులోకి తెచ్చారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరుగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

శాలివాహన సంఘం మండల కార్యవర్గం

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో శాలివాహన సంఘం మండలశాఖ సమావేశాన్ని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రాధారపు భిక్షపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శాపల్లి గ్రామానికి చెందిన నిమ్మనగోటి వెంకన్నను మండలాధ్యక్షుడిగా నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన రాధారపు రమేష్‌ను ప్రధాన కార్యదర్శిగా జిల్లా అధ్యక్షుడు నిమ్మనగోటి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి గందగిరి వెంకటేశ్వర్లు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి రమేష్, దశరథ, నిమ్మనగోటి కృష్ణయ్య, రాచకొండ కృష్ణయ్య, కంచర్ల రాము, రాధారపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఫంకా ఊరేగింపులో ముస్లిం మతపెద్దలతో ఎమ్మెల్యే వీరేశం



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం
- నకిరేకల్‌లో ఘనంగా ఫంకా ఊరేగింపు
- గోరెంకలపల్లిలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నకిరేకల్ : ముస్లిం మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్యే వీరేశం అన్నారు. నల్లగొండలో జరుగుతున్న సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలకు నకిరేకల్ నుంచి తీసుకెళ్లే ఫంకా ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. పట్టణంలో షాదీఖానా, ఖబరస్థాన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల, పటణాధ్యక్షులు పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, కొండ వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వీర్లపాటి రమేష్, ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, ఉపసర్పంచ్ మంగినపల్లి రాజు, ఎండీ మోయిజ్, మన్సూర్ అలీఖాన్, నజీర్, ఖదీర్, నాహిద్, ఫయీమ్, వాజిద్, జీషాన్, హలీమ్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

'కల్యాణలక్ష్మి' పేద ఆడబిడ్డలకు వరం

కల్యాణలక్ష్మి పథకం నిరుపేద ఆడబిడ్డలకు వరంలాంటిదని ఎమ్మెల్యే వీరేశం అన్నారు. మండలంలోని గోరెంకలపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి నుంచి మంజూరైన రూ.75 వేల చెక్కులను శుక్రవారం ఆయన స్వయంగా గ్రామానికి వెళ్లి వారికి అందజేసి మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, నర్సింగ్ శ్రీను, గాదగోని కొండయ్య, సర్పంచ్ వెంకటమ్మ కృష్ణయ్య, ఉపసర్పంచ్ వెంకటమ్మ పుల్లయ్య, చెట్టుపల్లి భాస్కర్, నర్సింగ్ సైదులు, పగడాల సైదులు, జాజుల రాజశేఖర్, వెంకన్న, వీరమల్లు, ప్రవీణ్, రవి, జాన్‌రెడ్డి, నాగయ్య, జానయ్య, దేవదాసు, సోమయ్య, దయాకర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం..

పట్టణంలోని 4వ వార్డుకు చెందిన కొండ నర్సమ్మ(60), బాబన్‌సాహెబ్‌గూడెంకు చెందిన సీత లింగయ్య(45) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం వారి భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియలకు రూ. 5 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, పట్టణాధ్యక్షుడు వెంకన్న, గాదగోని కొండయ్య, ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, తండు మమతసైదులు, వంటిపాక సరోజ శ్రీను, గునగంటి రాజు, యాతాకుల కిరణ్, యాసారపు శ్రీను, శివమూర్తి, సీత యల్లయ్య, ఎండీ జానిమియా, సంపత్ తదితరులున్నారు.

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- ఎంపీపీ లింగస్వామి
- కేజీబీవీలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : స్త్రీల అభ్యున్నతికి విశేష కృషి చేసిన సావిత్రీబాయి పూలేను మహిళలంతా ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ కొండ లింగస్వామి అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులతో కలిసి ఆయన సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత ఆమెకే దక్కిందని అన్నారు. అనంతరం విద్యార్థినులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో లూయిస్‌మేరీ, పద్మావతి, కేజీబీవీ ప్రత్యేకాధికారి డి.విజయశ్రీ, పామనుగుండ్ల ఉన్నత పాఠశాల హెచ్ఎం రాధిక, టీఎస్‌యూటీఎఫ్ మండలాధ్యక్షుడు పరశురాములు, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ మురళయ్య, పూల, ఉపాధ్యాయులు కాళేశ్వరి, ఎల్లమ్మ, విలసిత తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల ఎస్ఓ విజయశ్రీని సన్మానిస్తున్న ఎంపీపీ లింగస్వామి

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నార్కట్‌పల్లి : పట్టణ కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులతో కలిసి ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షం, ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్యయాదవ్, సర్పంచ్ అచ్చాలు గౌడ్, చింతకాయల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి లింగయ్యయాదవ్ పరామర్శ

కేతేపల్లి : మండల పరిధిలోని భీమారం గ్రామానికి చెందిన పజ్జూరు ఇస్తారి (94) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బడుగుల లింగయ్యయాదవ్ ఇస్తారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, వైస్ ఎంపీపీ కోట ముత్తయ్య, గ్రామ సర్పంచ్ బడుగుల కవితనరేందర్‌యాదవ్, నాయకులు చిముట వెంకన్నయాదవ్, చిముట ఉపేందర్‌యాదవ్, నాగరాజు, శ్రీను, తదితరులున్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు

నకిరేకల్ : మార్గశిర పురస్కరించుకుని పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ప్రభాత సేవ, తోమాల సేవ, అండాళ్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు, టీటీడీ ప్రవచకులు కైరంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తిరుప్పావై ప్రవచనాలు చేశారు. ఉదయం కుంకుమపూజ, లక్ష్మీసహస్రనామం, గోదా అష్టోత్తర పూజ, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో కందగట్ల పరమేశ్వరి, వీర్లపాటి సంధ్య, బ్రహ్మదేవర శోభ, కోటగిరి పద్మ, పాలరవపు మంగ, మంచుకొండ విజయమ్మ, గర్రె నాగమణి, వీర్లపాటి జయమ్మ, తెల్ల జయమ్మ, గజ్జి అనురాధ, గింజల రాధమ్మ, పూజారి కారంపూడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా నైపుణ్యం సాధించాలి : ఎంపీపీ

నార్కట్‌పల్లి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడా నైపుణ్యం సాధించాలని ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామంలో శాగంటి గణేష్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పుల్లెంల పద్మముత్తయ్య, సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, ఎంపీటీసీ మచ్చ ముత్యాలు, దుబ్బాక రాంమల్లేష్, కోటేష్, దేవేందర్, కమిటీ సభ్యులు గోగు రవి, శాగంటి సురేష్, రాజు, మచ్చ నరేష్, నాగరాజు, పరమేష్, జాని, నరేష్ పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ మల్లికార్జున్‌రెడ్డి

హైదరాబాద్ తరలిన క్రైస్తవులు


వాహనాలను జెండాఊపి ప్రారంభిస్తున్న రేఖల భద్రాద్రి, కంచర్ల, పాశం

నల్లగొండ కల్చరల్ : హైదరాబాద్‌లో శుక్రవారం జరిగే 'ప్రపంచ ప్రార్థనా దినోత్సవం'లో పాల్గొనేందుకు పలువురు క్రైస్తవులు జిల్లా కేంద్రం నుంచి తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక గడియారం సెంటర్‌లోని సెంటీనరీ స్వపోషణ తెలుగు బాప్టిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం వారు తరలి వెళ్లే వాహనాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేఖాల భద్రాద్రి, టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పర్తి ఎంపీపీ పాశం రాంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ మైనార్టీ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీఎస్ విలయం మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4 లక్షల మంది క్రైస్తవులు ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్ వెళ్తున్నట్లు తెలిపారు. ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి సహకారంతో ప్రత్యేక వాహనాల్లో వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, సంఘ కాపరి ఫాదర్ చంద్రశేఖర్, కౌన్సిలర్ దుబ్బ అశోక్‌సుందర్, కల్చరల్ వింగ్ నిర్వాహకులు ఎం.ట్రిన్సన్, రాంపారి నాగయ్య, టి.ఎలిష, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బకరం వెంకన్న, నాయకులు కట్టా శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు ప్రజాసేవా సమితి జిల్లా అధ్యక్షుడిగా సైదులు


సైదులుకు నియామకపత్రం ఇస్తున్న నాయకులు

నీలగిరి : సమాచారహక్కు ప్రజా సేవాసమితి జిల్లా అధ్యక్షుడిగా కులుకులపల్లి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మాతంగి సంపూర్ణ కుమార్, కోశాధికారిగా గండమల్ల శ్రీనివాసులు, కార్యదర్శిగా గంజిమల్ల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు ఆహర్నిశలు కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతులు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీడీఓ

తిప్పర్తి : మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండంలోని రాజుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామజ్యోతి సభ్యుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి తాగు, సాగునీటితో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ జ్యోతి సభ్యులు కలిపి ప్రజలకు మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. స్థానిక సర్పంచ్ చింతపల్లి పద్మ, ఈఓపీఆర్డీ జగదీశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

- యూకో బ్యాంక్ మేనేజర్ సమర్ ప్రతాప్


కేక్‌కట్ చేస్తున్న బ్యాంక్ మేనేజర్ సమర్‌ప్రతాప్, తదితరులు

పానగల్ : ఖాతాదారులకు మెరుగైన సేవలందించడంలో యూకో బ్యాంక్ ముందుంటుందని బ్యాంక్ మేనేజర్ సమర్ ప్రతాప్ మోహరానా అన్నారు. శుక్రవారం హైదరాబాద్ రోడ్డులోని యూకో బ్యాంక్ శాఖలో 6వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు ఇంటి, ఆభరణాలపై, వ్యవసాయ లోన్లు అందిస్తున్నట్లు తెలిపారు. తక్కువ వడ్డీతో రుణాలందిస్తుంది తామొక్కరమే అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆర్. ప్రవీణ్ నాయక్, బండారు ప్రసాద్, డా॥ పుల్లారావు, శౌరయ్య, సామ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బా క సతీష్‌కు టీఆర్‌ఎస్వీ ఘన నివాళి


సతీష్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీఆర్‌ఎస్వీ నాయకులు

రామగిరి : టీఆర్‌ఎస్వీ ఎన్జీ కాలేజి కార్యదర్శి దుబ్బాక సతీష్‌యాదవ్ విద్యుదాఘాతంతో మృతి చెందాడు. శుక్రవారం కళాశాలలో టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సతీ ష్ యాదవ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోఆర్డినేటర్ జిల్లా శంకర్, నాయకులు రంజిత్, నల్లగంతల అరుణ్‌కుమార్, అశోక్, నవీన్, ప్రవీణ్, సింధు, మల్లిక, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన కంచర్ల

నల్లగొండక్రైం: విద్యుదాఘూతంతో మృతి చెందిన ఎన్జీ కాలేజీ టీఆర్‌ఎస్వీ నాయకుడు దుబ్బక సతీష్ మృతదేహాన్ని జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖాన మార్చులో టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు.

ముగిసిన యువ చైతన్య శిక్షణ తరగతులు


శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందిస్తున్న అమరేందర్‌రెడ్డి

నల్లగొండరూరల్: నెహ్రూ యువ కేంద్రం, అభినవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాఘవేంద్రకాలనీ కమ్యూనిటీ హాలులో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. యువ నాయకత్వ–వ్యక్తిత్వ వికాస–యువ చైతన్య అనే అంశాలపై యువకులకు శిక్షణ ఇస్తున్నారు. ముగింపు కార్యక్రమానికి రెడ్‌క్రాస్ చైర్మన్ అమరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంజీయూ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి నవీన్ కుమార్, నెహ్రూ యువ కేంద్రం యూత్ కోఆర్డినేటర్ ఎన్‌ఎస్. మనోరంజన్, శేషగిరి రావు, శ్రీనివాస్, అభినవ్ యూత్ అధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత గంజి రాజేందర్, ఎన్‌వైకే వలంటీర్లు, నర్సింహా, సైదులు, సాయి, రామన్న, సురేష్‌రెడ్డి, హరికృష్ణ, రాము, రాంప్రసాద్, బట్టునవీన్, పాల్గొన్నారు.

ఆర్టీసీ టికెట్ బుకింగ్ కౌంటర్ పునరుద్ధరించాలని వినతి


జేసీకి వినతిపత్రం అందిస్తున్న రావుల శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండక్రైం: నల్లగొండలోని వీటీకాలనీ బస్టాప్‌లో ఆర్టీసీ నాన్‌స్టాప్ బస్సుల టికెట్ బుకింగ్ సౌకర్యం ఇటీవల నిలిపివేశారని, దానిని పునరుద్ధరించాలని కోరుతూ 39 వార్డు కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం జేసీ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కౌంటర్ తీసివేయడం వల్ల పట్టణంలోని రాఘవేంద్రకాలనీ, తిరుమలనగర్, లక్ష్మీనగర్, మర్రిగూడ, చర్లపల్లి, యాటకన్నారెడ్డి, బాలాజీకాలని, సూర్యనగర్ తదితర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వినతి అందజేసిన వారిలో ఆవుల రామన్నయాదవ్, తదితరులు ఉన్నారు.

మోటారు వాహన చట్టం సవరణ బిల్లును ఉపసంహరించాలి


డిపో ఎదుట ధర్నా నిర్వహిస్తున్న తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు

నల్లగొండక్రైం: మోటారు వాహన చట్టం సవరణ బిల్లును కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ డిపోవద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రీజినల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, చైర్మన్ గౌస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న మోటార్ వాహన చట్టం 2017 సవరణ బిల్లుతో ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. దీని వల్ల డ్రైవర్లు ఉద్యోగం చేయలేని పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ కార్యదర్శి టి.జె.రావు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు వెంకటయ్య, పి.ఆర్‌రెడ్డి, నాయకులు ఐఎస్.రెడ్డి, కె. దయాకర్, ఎండీ. అనూస్, విఎస్.రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

12న స్వామి వివేకానంద జయంతి



కరపత్రం ఆవిష్కరిస్తున్న టీపీయుఎస్ నాయకులు

నల్లగొండ విద్యావిభాగం : ఈ నెల 12న టీపీయూఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 155వ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సాయిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టాపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అలుగుబెల్లి పాపిరెడ్డి, తెలకపల్లి పెంటయ్యా, ఇరుగు శ్రీరాములు, చక్రధర్, మల్లికార్జున్, నర్సింహారెడ్డి, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

మందడి నర్సిరెడ్డికి ఘన సత్కారం


నర్సిరెడ్డిని సన్మానిస్తున్న సంఘాల నాయకులు

నల్లగొండ విద్యావిభాగం : ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మందడి నర్సిరెడ్డిని శుక్రవారం కళాశాల ఆవరణంలో ఘనంగా సత్కరించారు. ఎయిడెడ్ జూనియర్ కళాశాల రాష్ట్ర ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ , అధ్యాపకుల అసోసియేషన్, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో ఆయనను శాలువా, పూలమాలలతో సత్కారించారు. కార్యక్రమంలో ఎయిడెడ్ కళాశాల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.మధుసుధన్‌రెడ్డి, నాయకులు రమేష్, గట్టుపల్లి అశోక్‌రెడ్డి, హెమ్లానాయక్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి : ఎంపీడీఓ

నల్లగొండరూరల్: గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఇళ్లల్లో మరుగుదొడ్డి నిర్మించుకొని తమ గ్రామాన్ని ఓడీఎఫ్‌గా మరల్చుకోవాలని నల్లగొండ ఎంపీడీఓ కత్తుల సత్యమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లి, అప్పాజిపేట, దోనకల్ గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆమె వెంట ఆయా గ్రామాల సర్పంచులు అయ్యాడపు ప్రకాష్‌రెడ్డి, గంగుల ఆండాలుసైదులు, వైస్ ఎంపీపీ నడ్డి హేమలత, ఎంపీటీసీలు రాపర్తి శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు విజయా గాంధీ రహేనా, సామ కవితారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ సభను జయప్రదం చేయాలి : సైదులు

మాడ్గులపల్లి : ఈ నెల 10వ తేదీన మండల కేంద్రంలో జరిగే వికలాంగుల హక్కుల పోరాట సమితి సభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కోకన్వీనర్ వీరబోయిన సైదులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, కార్యదర్శి చంద్రమౌళి, లక్ష్మి, సైదులు, పాపయ్య, జానకిరాములు, శేఖర్, అక్కమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో భూ వివాదం

పానగల్: పాత బస్తీలోని హనుమాన్‌నగర్‌లో ఆలయ కమిటీ, దళిత సంఘాల మధ్య భూ వివాదం ఏర్పడి ఘర్షణ వాతావరణం నెలకొంది. హనుమాన్ గుడి సమీపంలో ఉన్న భూమి దళితులు కబ్జా చేశారని ఆలయ కమిటీ సభ్యులు, దళితులకు సంబంధించిన భూమినే గుడిపేరుతో స్వాధీనం చేసుకున్నారని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. గుడి సమీపంలో శుక్రవారం ఇరు వర్గాల మధ్య మాట మాట పెరగడంతో ఘర్షణ వాతావరణం నెలకొన్నది. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ హన్మంతరెడ్డి అక్కడికి చేరుకొని ఇరు వర్గాలను శాంతపర్చారు. ఆలయ భూమిని ఆలయానికే కేటాయించాలని కమిటి సభ్యులు, తమ భూమిని శ్మశాన వాటికకు అప్పగించాలని దళిత సంఘాలు వేర్వేరుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.

నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే ధ్యేయం

- టీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


ఇప్పర్తిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

మునుగోడు : నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన ధ్యేయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇప్పర్తిలో ఎంపీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం శుక్రవారం ఇంటింటికి వెళ్లి టీఆర్‌ఎస్ అభ్యర్థి కదిరె లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించేందుకు ప్రాజెక్టు పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఫ్లోరోసిస్‌ను తరిమికొట్టడమే తమ లక్ష్యమన్నారు. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలతో పాటు గ్రామ ప్రజలంతా లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో ప్రధాన వీధుల వెంట అపరిశుభ్ర ప్రాంతాలను గుర్తించి ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా టీఆర్‌ఎస్ గెలుపును అడ్డుకోలేరన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బొడ్డు నర్సింహగౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ బండా పురుషోత్తమ్‌రెడ్డి, పార్టీ జిల్లా నాయకుడు భవనం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి కదిరె లింగయ్య, వార్డు సభ్యుడు దోటి సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు కొత్త శంకర్, నాయకులు చీమల రాజు, రేపాక శంకర్, బూడిద వెంకన్న, బోయ సతీష్, బొజ్జ శ్రీను, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా భూ దస్త్రాల ప్రక్షాళన : ఆర్డీఓ


రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ వెంకటాచారి

నార్కట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించినట్లు ఆర్డీఓ వెంకటాచారి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. సర్వేకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించి మాట్లాడారు. నల్లగొండ డివిజన్ పరిధిలో 5 లక్షల 70 వేల 889 ఎకరాల భూమి ఉండగా 5 లక్షల 35 వేల 681 ఎకరాలకు సంబంధించి సమస్యలు లేకుండా పరిశీలించినట్లు తెలిపారు. జిల్లాలో 95 శాతం ప్రక్షాళన పూర్తయినట్లు పేర్కొన్నారు. మిగిలిన 5 శాతం భూమి వివాదంలో ఉన్నందున పార్ట్-బీలో నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 3 వేల 425 ఎకరాల అసైన్డ్ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. మండలంలో 56 వేల 969 ఎరకాల భూమి ఉండగా 55 వేల 7 వేల 619 ఎకరాలను సరిచేసినట్లు పేర్కొన్నారు. మిగిలినది పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. త్వరలో భూ పట్టాదారులకు డిజిటల్ పాస్‌పుస్తకాలు అందజేస్తామని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ పోల విజయలక్ష్మి, సిబ్బంది రామారావు, శాస్త్రి, రాజు, శోభన్ బాబు తదితరులు ఉన్నారు.

9న 'ఆట' సమావేశం

నల్లగొండరూరల్ : భద్రాచలం వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా ఈ నెల 9న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో అవార్డు టీచర్స్ అసోసియేషన్ (ఆట) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల మల్లికార్జున్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. వివరాలకు సెల్: 7382633639కు సంప్రదించాలని కోరారు.

ఎన్ఎస్ఎస్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ఎంజీయూనివర్సిటీ: మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని డిగ్రీ, పీజీ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్‌లో పని చేస్తున్న ప్రోగ్రాం అధికారులకు అందించే అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దోమల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులకు ఈ నెల 22 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. అయితే 2015-16లోని 175 యూనిట్, 2016-17లోని 165 యూనిట్లలో పని చేసిన వారు అర్హులన్నారు.

సంక్షేమ పథకాలే టీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి

- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల


సమావేశంలో మాట్లాడుతున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

కనగల్ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే టీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఆదరించి బ్రహ్మరథం పడుతున్నరన్నారు. నల్లగొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డితో ఒరిగిందేమి లేదన్నారు. ఈసారి ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ సీట్లను టీఆర్‌ఎస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఆయన వెంట ఎంపీపీ కొప్పుల కృష్ణయ్య, మండలాధ్యక్షుడు కరింపాష, బకరం వెంకన్న, జిల్లా నాయకులు ఐతగోని యాదయ్యగౌడ్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు నర్సింగ్ సునీతాకృష్ణయ్యగౌడ్, చిట్ల వెంకటేశం, లింగస్వామి, మామిడాల శివ, బోయపల్లి జానయ్య, బల్గూరి మల్లయ్య, మండలి పరమేష్, ఆశీర్వాదం, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీఓ భాస్కర్‌గౌడ్

కనగల్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో మండలంలోని రేగట్టె గ్రామంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రాపర్తి భాస్కర్‌గౌడ్ అన్నారు. ఇందులో డైరీఫాం, వర్మికంపోస్ట్ తయారీ విధానంపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట కో ఆర్డినేటర్ జనార్దన్, ఏర్రొల్ల సురేష్, గ్రామ రైతు సమతి కన్వీనర్ దొమ్మెటి అంజయ్య, జిల్లా నాగరాజు, బొడ్డు ఖాసీం, రాజేందర్ తదితరులు ఉన్నారు.

గీత కార్మికుడి మృతికి జడ్పీటీసీ తండు సంతాపం


మృతుడి పిల్లలను పరామర్శిస్తున్న జడ్పీటీసీ సైదులుగౌడ్

నల్లగొండరూరల్ : నల్లగొండ సమీపంలోని పానగల్‌కు చెందిన గీతకార్మికుడు రాముల నర్సింహ గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. శుక్రవారం నర్సింహ మృతదేహాన్ని తిప్పర్తి జడ్పీటీసీ తండు సైదులు గౌడ్ సందర్శించి నివాళులర్పించారు. ఆయ న వెంట గుండగోని సోమశేఖర్‌గౌడ్, కొప్పు సత్తయ్య, ఐతగోని జనార్దన్, సైదులు, రాములు, వెంకన్న, పిచ్చ య్య, బుచ్చయ్య ఉన్నారు.